తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 26 నవంబర్ 2024 | పేజీలు-13

## ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే ఎంతో అభివృద్ధి చేశాం



# పెరిగిన రియల్ వ్యాపారం



- స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక
- అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయి
- రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు

**హైదరాబాద్**

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది.ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్‌లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ - మిగతా2లో

# బీ కేర్‌ఫుల్




- సోషల్ మీడియాలో అలాంటి పోస్టులు షేర్ చేస్తే చిప్పకూడే
- సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు

**హైదరాబాద్**

ఆధునిక సమాజంలో మాటలకంటే సెల్‌ఫోన్ మీటలే ప్రమాద కరంగా మారుతున్నాయి. ఫోన్ చేతిలో ఉంది కదా అని సోషల్ మీడియాలో అవసరం లేకున్నా అనాలోచితంగా అసభ్యకర పోస్టులను, వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ ఆ రోజుకి ఆనందం పొందుతున్నప్పటికీ చివరకు కటకటాలపాలవుతున్నారు. చట్టాలు ఏం చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంతో పాటు తప్పుడు పోస్టులు - మిగతా2లో

## అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే
# రేవంత్ పనిచేస్తుండు

- ప్రజల కోసం కాదు.. మండిపడ్డ కేటీఆర్
- లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు



**మానుకోట**

ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. గిరిజన, దళిత, - మిగతా3లో

# ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే ఎంతో అభివృద్ధి చేశాం

**ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తాం**
**ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు -2024**
**హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందుంచుతా**
**హుస్నాబాద్ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రైసింగ్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సాంస్కృతిక కార్యక్రమాల హుస్నాబాద్ లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద 80 మంది కళాకారులతో అట్టహాసంగా జరిగింది. కళాకారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నాటికల రూపంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలు చేస్తున్న పథకాలు సంక్షేమము, అభివృద్ధి చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హుస్నాబాద్ లో జరిగిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సభకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభకు హుస్నాబాద్ నియోజకవర్గం పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో కళాబృందాలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. వంతడ్పుల నాగరాజు బృందం హుస్నాబాద్ లో చేసిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు గత 11 నెలలుగా రాష్ట్రంలో నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాల భర్తీ, గద్దర్ కు జ్ఞాపకంగా గద్దర్ అవార్డ్స్, రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు జరుగుతుంది. సన్నధాన్యానికి 500 బోనస్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, యువ వికాసం తదితర పథకాలను పాటల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది



క్రితం రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందనీ హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే, మంత్రి గా అయ్యాననీ మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు చెప్పడానికి ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు పేరుతో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుందనీ తెలిపారు. మొదటి సంవత్సరం లోనే ఇంత అభివృద్ధి జరిగిందనీ వచ్చే 4 సంవత్సరాల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందించుతానని తెలిపారు. తనని గెలిపించిన ఏడాదిలోనే ఇంత అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ ప్రజలు ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. మీ ఎమ్మెల్యే గా మంత్రిగా ప్రజల పక్షాన అండగా ఉంటున్నానని హుస్నాబాద్ గౌరవాన్ని మరింత పెంచుతానని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని ఇంటికి వచ్చి గతంలో ఇచ్చిన గ్యారంటీ కార్డ్స్ హామీలు అన్ని అమలు చేస్తమని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు పడుతున్నాయని తెలిపారు.రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తైందనీ 2 లక్షల పైన ఉన్న వారి రుణమాఫీ కూడా అవుతుందన్నారు. 10 ఏళ్లలో గురుకుల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తమ ప్రభుత్వంలో 40 శాతం డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచామన్నారు.కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు కడతమన్నారనీ కానీ పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పుడు కాలువల నిర్మాణం కోసం 430 కోట్లు కేటాయించి భూసేకరణ జరుగుతుందని తెలిపారు.హుస్నాబాద్ లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. త్వరలోనే హుస్నాబాద్ పట్టణంలో 150 పడకల ఆసుపత్రి కి శంఖు స్థాపన జరుగుతుందన్నారు. హుస్నాబాద్ నుండి కరీంనగర్ హుస్నాబాద్ జనగాం వెళ్ళే రోడ్ల విస్తరణ జరుగుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి శెట్విన్ కేంద్రాన్ని తెచ్చామని గుర్తు చేశారు. టామ్ కాం కంపెనీ ద్వారా విదేశాలకు వెళ్ళే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తమన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , 500 కి గ్యాస్,10 లక్షల ఆరోగ్య శ్రీ, అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుందనీ అందరూ సమాచారం ఇవ్వాలని కోరారు.అనంతరం సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ తెలంగాణ పోరాట స్పూర్తి, త్యాగాలు, మన భాష, మన సంస్కృతి తెలంగాణ పండగలు చాటి చెప్పే విధంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధినీ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 3 లక్షల 25 వేల కుటుంబాలకు 3 లక్షల 15 వేల కుటుంబాలు సర్వే పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, వల్లపు రాజు, పున్న లావణ్య సది, కోమటి స్వర్ణలత, సరోజన, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు డాక్టర్ అక్కు శ్రీనివాస్, జిల్లా అధికారులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బీ కేర్‌ఫుల్




-మొదటిపేజీ తరువాయి

పెడితే ఎలాంటి కేసులు నమోదు చేయవచ్చో తెలుసుకుందాం. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే : నల్గొండ జిల్లాకు చెందినటువంటి ఓ యువతి ఏపీ ముఖ్యమంత్రి కుటుంబసభ్యులను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సదరు యువతి వాడుతున్న ఫేస్‌బుక్ అకౌంట్?కు తన సోదరుడి సెల్?ఫోన్ నంబరు లింకై ఉండటంతో ఆ రాష్ట్ర పోలీసులు ఇటీవల గ్రామానికొచ్చి అతడిని అరెస్టుచేసి తీసుకెళ్లారు. ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే ఆలోచనలో ఉన్న ఆ యువకుడి భవిష్యత్తు ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.” భవిష్యత్ అంధకారం : ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణల్లో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై పాలక, ప్రతిపక్ష పార్టీల సోషల్‌మీడియా టీమ్‌లు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఆ పోస్టులను చూసి స్పందిస్తున్న కొందరు తమ పార్టీ, నాయకుడిపై అభిమానం చాటుకోవాలన్న తపనతో విచక్షణ మరచి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. అనవసర విషయాల్లో తలదూర్చి ఆపద కొనితెచ్చుకుంటున్నారు.

**కేసులతో నష్టమిలా :**

చదువులు, ఉద్యోగాల నిమిత్తం విదేశాలకు వెళ్లేవారు పోలీసుల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రాన్ని (ఎన్‌వోసీ) తీసుకోవాలి. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినప్పుడు హిస్టరీ ప్రొఫైల్ తీస్తారు. ఏవైనా కేసులుంటే ఎన్‌వోసీ ఇవ్వరు.

ఒక్కసారి కేసు నమోదైందంటే వారిపై పోలీసుల నిఘా ఉంటుంది. దీనివల్ల పిల్లల తల్లిదండ్రులకూ ఇబ్బందే. కేసులు నమోదైతే వారు దొరకనిపక్షంలో కన్నవారిని స్టేషన్‌కు తీసుకొస్తారు.

సోషల్? మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా, అసత్య ప్రచారాలు చేసినా లైకులు కొట్టినా అంతే సంగతులు. పోలీసు యంత్రాంగం చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది.

సోషల్ మీడియాలో ఇలా చేయడం నేరం : ఉద్దేశపూర్వకంగానో లేదా దురుద్దేశంతో సోషల్? మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడకూడదు. ఇలాంటి సమాచారాన్ని ప్రజలకు షేర్ చేయవద్దు. జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు చేయకూడదు. క్షణికానందం కోసం రాజకీయ నాయకులు, ప్రత్యర్థులు, విరోధులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే జీవితం అంధకారమవుతుంది.

**చట్టాలు, శిక్షలు :** భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), ఐటీ చట్టం, సైబర్ క్రైమ్స్? యాక్ట్? ప్రకారం ఫేక్, మార్ఫింగ్ చిత్రాలు, వీడియోలు వ్యాప్తి చేసి, అవతలి వ్యక్తుల వ్యక్తిత్వ హననానికి పాల్పడినట్లయితే

67 ఆఫ్ ఐటీ చట్టం కింద కేసు
నేరం రుజువైనట్లయితే మూడేళ్ల జైలుశిక్ష
జరిమానా రూ.5 లక్షలు
అసభ్యకర పోస్టులు పెట్టినట్లయితే
67 ఏ ఆప్ ఐటీ చట్టం కింద కేసు
5 ఏళ్ల పాటు జైలు శిక్ష
రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం
ప్రముఖ వ్యక్తుల పేర్లతో (ఇంపర్షన్)
66డీ ఆప్ ఐటీ చట్టం కింద కేసు
3 ఏళ్లు జైలు శిక్ష
లక్ష రూపాయల జరిమానా
తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి
బీఎన్ఎస్(భారత న్యాయ సంహిత) చట్టంలోని 336(4) సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు.
సమాజంలో సంఘాలు, సమూహాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినట్లయితే
భారత న్యాయ సంహిత చట్టంలోని 356(2) సెక్షన్‌తోపాటు పరువునష్టం కింద కేసులు నమోదు చేసే అవకాశం
జుగుప్సాకరంగా ఉన్న ఫొటోలు, వీడియోలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే
ఎలక్ట్రానిక్స్ ఎవిడెన్స్‌గా పరిగణించి భారత న్యాయ సంహిత చట్టంలోని 353(2) సెక్షన్ కింద కేసు.

పోలీసులు ఏం చెబుతున్నారంటే? : చేతిలో సెల్?ఫోన్? ఉంది కదా అని ఏవి పడితే అవి వైరల్ చేయకూడదు. అవమానకర, అసభ్యకర సమాచార మార్పిడికి అడ్మిన్లే బాధ్యులు. ఈ విషయాల్లో పిల్లలు భాగస్వాములు కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. పదే పదే తప్పుడు సోషల్? మీడియా పోస్టులు పెడితే రౌడీషీట్, సస్పెక్ట్ షీట్, సైబర్ బుల్లీస్ షీట్?ను తెరుస్తారు. ఇవి ఒకసారి ఎవరిపైనైనా నమోదైతే ఉపసంహరించడం అంత సులువు కాదు.

## అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే రేవంత్ పనిచేస్తుండు..

-మొదటిపేజీ తరువాయి

పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు.

# డిసెంబర్ 15 ఆమరణ నిరాహార దీక్ష చేస్తా

**-ఆధారాలున్న చర్యలు తీసుకోవడం లేదు**
**-అక్రమాలను పెంచి పోషిస్తున్నా ఉన్నతాధికారులు**
**-సిద్దిపేట మున్సిపల్ గేటు ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తా**
**-ఆర్టీఐ కార్యకర్త షాదుల్**



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

సిద్దిపేట మున్సిపాలిటీ లో పనిచేస్తున్న అధికారి అక్రమంగా పదోన్నతి పొందిన ఉన్నతాధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని తన వద్ద ఉన్న ఆధారాలు అధికారులకు అందించిన చీమ కుట్టినట్టు కూడ లేదని ఆర్టీ ఐ కార్యకర్త షాదుల్ విమర్శించారు. సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు.అక్రమంగా పదోన్నతి పొందిన అధికారిని వెనుకేసుకొస్తున్న జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల చర్యలకు నీరసనగ డిసెంబర్ 15 సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. అక్రమంగా పదోన్నతి పోంది ప్రజల సొమ్మును జీతం గా తీసుకుంటున్నా ఉన్నంతధికారులు చూసి చూడకుండా ఉండడం సిగ్గు చేటు అన్నారు. ఆ అధికారి అక్రమంగ పదోన్నతి పొందినట్టు తన దగ్గర ప్రతి ఒక్క ఆధారం ఉందని వాటిని జిల్లా కలెక్టర్ కె కాకుండా హైదరాబాద్ లోని హెడ్ ఆఫీస్లో అందించానని తెలిపారు. అధికారిపై చర్యలు తీసుకోవడానికి తాత్సరం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. అతని పై చర్యలు తీసుకోవడమే కాకుండా తీసుకున్న జీతం రికవరీ చేసేదాకా అలాగే అక్రమంగా పదోన్నతి పొందినందుకు ఆయనపై, ఆయనకు సహకరించిన అధికారులపై కేసులు నమోదు చేసేవరకు పోరాడుతానన్నారు.

# పట్టింపు లేని ప్రత్యేక అధికారుల పాలన శివార్ వెంకటాపూర్ గ్రామంలో కంపు కొడుతున్న డ్రైనేజీ

**-అవస్థలు పడుతున్న కాలనీవాసులు**



మర్కూక్ నవంబర్ 25(ప్రజాజ్యోతి )

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవి కాలం ముగియగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకొనసాగిస్తుంది. పట్టింపు లేని ప్రత్యేక అధికారుల పాలనతో గ్రామాల్లో మురికి కాలువలు డ్రైనేజీ శుభ్రపరచక కంపు కొడుతున్నాయి. అనటానికి మర్కూక్ మండలంలోని శివార్ వేంకటాపూర్ గ్రామంలో మురికి కాలువల డ్రైనేజీ పరిస్థితి అధ్వానంగా తయారయింది. మురికి డ్రైనేజీ కాలువలు శుభ్రపరచక అపరిశుభ్రతతో కంపు కొడుతున్న మురికితో కాలనీ వాసులంతా అవస్థలు ఎదుర్కొంటు న్నామని శివార్ వెంకటాపూర్ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి కాలువల శుభ్రత పట్ల గ్రామ కార్యదర్శి కి గ్రామ ప్రత్యేక అధికారికి తెలియజేసిన పట్టించు కోవడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజల అవస్థలు పట్టించుకునే అధికారులు లేరని ఆ గ్రామ ప్రజల్లో ఆవేద వ్యక్తం అవుతుంది ప్రత్యేక అధికారుల పాలన గ్రామ ప్రజలకు శాపంగా మారిందని గ్రామ శుభ్రత పట్ల ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అపరి శుభ్రతతో కంపు కొడుతున్న మురికి కాలువల పట్ల సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ప్రజలు అనారోగ్యనికి గురి కాకుండా చూడాలని ఆ గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

# సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డా. వెన్నెలకు అభినందనలు

**-ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు సుల్తానా అమర్**



రాయపోల్ నవంబర్ 25 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్పర్సన్ గా ప్రజా యుద్ధ నౌక గద్దర్ కూతురు డాక్టర్ జి. వి వెన్నెల నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవ కురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ డాక్టర్ వెన్నెల నివాసంలో కలిసి ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి శుభ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళాకారుడిగా జీవితాంతం ప్రజల కోసమే పాటలు పాడుతూ ప్రజలను చైతన్య పరుస్తూ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జనం కోసమే జీవించిన ప్రజా యుద్ధనౌక గద్దరన్న కూతురు డాక్టర్ జి. వి వెన్నెల కు సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ పదవి ఇవ్వడం ద్వారా యావత్ తెలంగాణ కళాకారులందకి దక్కిన గుర్తింపుగా పేర్కొన్నారు. దేశంలోనే గొప్ప కళాకారుడు గద్దర్. ఆయన కూతురుకి ఈ పదవి దక్కడం గర్వకారణం అన్నారు. కలలకు పుట్టినిల్లు తెలంగాణ రాష్టం. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను యావత్ ప్రపంచానికి తెలియజేసేదే కళాకారులు. అలాంటి కళాకారుల శాఖ సాంస్కృతిక సారధి చైర్పర్సన్ గా డాక్టర్ జి.వి వెన్నెలక్క నియమితులు కావడం మహిళా లోకానికి గర్వకరణం అన్నారు. కళాకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తూ కళాకారుల చేత తెలంగాణ చరిత్రను మరింత ముందుకు తీసుకెళ్లడానికి వెన్నెలక్క కృషి చేయాలని ఆశిస్తూ ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, ఇంతియాజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-మ్యాకల కనకయ్య ముదిరాజ్**



మర్కూక్ నవంబర్ 25(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం నరిగే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు నరిగే కరుణాకర్ నరిగే కనకయ్య నరిగే మల్లేశం మహేష్ వున్నారు.

# పశుగణనకు ప్రజలు సహకరించాలి



జగదేవపూర్,25(ప్రజాజ్యోతి)

మండల వ్యాప్తంగా కొనసాగుతున్న పశుగణన కార్యక్రమానికి ప్రజలు సమాచారం అందించి సహకరించాలని మండల పశు వైద్యాధికారిణి శ్వేత కోరారు. మండల కేంద్రంతో పాటు లింగారెడ్డిపల్లి లో జగదేవ్పూర్ ప్రాథమిక పశు వైద్య, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పశు గణనను చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా జరుగుతున్న 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమం రెండు నెలల పాటు కొనసాగుతుందన్నారు. ప్రతి రైతు తమ పాడి పశువుల పోగులు (ట్యాగ్) నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ దారులకు పశువుల సమగ్ర సమాచారాన్ని తెలిపి, పశుగణ రంగ పథకాల రూప కల్పనకు బాటలు వేయాలన్నారు. సర్వేలో వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్, గోపాల మిత్రలు కనక స్వామి, యాదగిరి ఉన్నారు.

# నిరుద్యోగుల గొంతుకనై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

కోహెడ నవంబర్.25(ప్రజా జ్యోతి)

పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే శాసనమండలిలో లక్షల మంది నిరుద్యోగుల గొంతుకనై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నాంతబాద్ జనార్దన్ అన్నారు. మండలంలోని రాంచంద్రపూర్ గ్రామంలో పలువురు, పట్ట బద్రులు, విద్యార్థులును కలిశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్ట బద్రుల శ్రేయస్సు కోసం ప్రతి పట్ట బద్రునికీ బిమా సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రైవేట్ ఉద్యోగస్తులుకు ఉద్యోగ బాధ్యత కల్పించే విధంగా కృషి చేస్తానని, జివో 29 మరియు జివో 317 రద్దు కోసం శాసనమండలి లో ప్రశ్నించడానికి ముందు ఉంటానాని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం కోసం పని చేస్తానని, యువత రాజకీయా ల్లోకి రావాలని ధృడ సంకల్పాన్ని ఫట్ట బధ్రులందరు మొదటి ప్రాధాన్యత ఓటును వేయలాని విజ్ఞప్తి చేస్తూ పట్ట బద్రుల తనని ఆశ్విరిందచాలని కోరారు.

# 75 యేండ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**-రాజ్యాంగం ద్వారనే దళితుల విముక్తి**

**-బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**రాయపోల్ నవంబర్ 25 ప్రజాజ్యోతి**



75 ఏళ్ల రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ఉత్సవంల జరపాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు సోమవారం నాడు రాయపోల్ మండలం కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను కోరాడు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది మంది అణగారిన వర్గాలను బాని సత్వం, దోపిడీ, పీడన, అవిద్య నుండి భారత రాజ్యాంగం విముక్తి కల్పించిందన్నారు.భారత రాజ్యాంగం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని,75 ఏళ్ళ సందర్భంగా లోకసభ, రాజ్యసభ ఉభయ సభల సంయుక్త సమావేశాలు జరుగుతు న్నందున రాష్ట్ర అసెంబ్లీ, శాసనమండలి సభల సంయుక్త సమావేశాలు నిర్వహించి భారత రాజ్యాంగ స్ఫూర్తిపై చర్చించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కాలేజిలు, సంక్షేమ హస్టల్స్,- ఒసిడెన్షియల్ పాఠశాలలో,ప్రభుత్వ కార్యాలయాలలో అందరూ రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేసేలా అధికారికంగా నిర్వహించి, పండగ లాగ జరిపి బాబాసాహెబ్ అంబేద్కర్ ఉద్యమ వారసత్వాన్ని కొనియాడాలని అన్నారు.

# బాలిక అదృశ్యంపై పోలీసుల సీరియస్



**-కేసును చేదించేందుకు ప్రత్యేక నిఘా**

**-మనవరాలి కోసం అవ్వ ఆరాటం**

**తాండూర్ నవంబర్ 25 ప్రజా జ్యోతి:**

బాలిక అదృశ్యంపై కరన్ కోట్ పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామానికి చెందిన ఓ బాలిక స్థానిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతుంది. రోజు మాదిరిగానే ఇంట్లో ఉన్న బాలిక స్వాతి ఈ నెల 22న గ్రామంలోని ఓ దుకాణంకు వెళ్ళి ఉప్పు తీసుకొస్తానంటూ వెళ్లి తిరిగి రాలేదని బాలిక అవ్వ లాలమ్మ కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సామెల్ అనే అబ్బాయి వాగ్మూలం ప్రకారం ఎవ్వరో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బాలికను పల్సర్ బైక్ పై తీసుకెళ్లారనే అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా తన మనమరాలు స్వాతి ఆచూకీ కోసం ఆరాటపడుతూ ఎలాగైనా తన వద్దకు తీసుకురావాలని పోలీసులతో మొరపెట్టుకున్నట్లు వెల్లడించారు. తాండూరు మండలంలో జరిగిన బాలిక అదృశ్యం వ్యవహారంపై సీరియస్ గా తీసుకున్న పోలీసులు బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామని పోలీసులు వెల్లడించారు. బాలిక అదృశ్యం వ్యవహారం పై వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ విఠల్ రెడ్డి బాలిక అవ్వ లాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



# పరిగి మున్సిపాలిటీ ప్రజలకు తీరబోతున్న తాగునీటి కష్టాలు





**- 16 కోట్ల వ్యయంతో వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులు**

**- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**పరిగి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):**

పరిగి మున్సిపల్ పరిధిలో 16 కోట్ల రూపాయలతో అమృత్ 2.0 పథకంలో భాగంగా ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్, త్రాగునీరు అందించాలన్న దృఢ సంకల్పంతో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి 5వ వార్డు తిరుమల వెంచర్ లో 13.10 కోట్ల వ్యయంతో ట్యాంక్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. 13వ వార్డు వెంకటేశ్వర కాలనీలో 1.30 కోట్ల వ్యయంతో, 10వ వార్డు శ్రీనివాస కాలనీలో 1.10 కోట్ల వ్యయంతో ట్యాంక్ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో, బ్లాక్ ఎ అధ్యక్షులు సిద్ధాంతి పార్థసారధి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, వైస్ చార్మెన్ అయూబ్, కౌన్సిలర్లు శ్రీనివాస్ పవర్, మల్లేష్, సర్వర్, అక్బర్, చిన్న నర్సింలు, అభరామ్ పంతులు, అనేమ్ ఆంజనే యులు, వెంకటరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం



**హుస్నాబాద్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ అంబేద్కర్ సంఘం హుస్నాబాద్ మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. హుస్నాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన అంబేద్కర్ వారసుడు గడిపె చిన్న బాలును ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శులు తొందూరి ఎల్లన్న, కండె సుధాకర్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బెజ్జంకి బాబు, మండల కార్యదర్శి కోడంజ స్వామి, ఉపాధ్యక్షులు మెరుగు వెంకన్న, హనుమకొండ జిల్లా కో కన్వీనర్ సాతూరి రాజమౌళి, నియోజకవర్గ కార్యదర్శి గొర్రె థామస్, కోడముంజ శ్రీను, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన లా విద్యార్థిని శ్రావ్య కు న్యాయం చేయాలి

**- శ్రావ్య మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి**

**-అఖిల భారత గిరిజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవింద్ నాయక్**

**పరిగి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):**



రంగారెడ్డి జిల్లా కడ్తల్ పక్కన ఓ తాండకు చెందిన ఇస్లావత్ శ్రావ్య ఎల్బీనగర్ లోని మహాత్మా గాంధీ లా కాలేజీలో లా థర్డ్ ఇయర్ చదువుతూ కన్సల్టెన్సీ యజమాని నవీన్ కార్యాలయంలో ఫాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, గిరిజన లా విద్యార్థిని శ్రావ్యది ఆత్మహత్య కాదని లైంగిక వేధింపులు చేసి, హత్య చేశారని శ్రావ్య మృతికి కారకులైన నవీన్ ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అఖిల భారత గిరిజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటన జరిగిన కొద్ది సేపటికే సమాచారం తెలిసిన పోలీసులు హుటాహుటిన మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించడం అనుమానం వ్యక్తం చేశారు.శ్రావ్య మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజధానిలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.

## నూతన కాఫీ షాప్ ప్రారంభోత్సవం

**పరిగి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**



పరిగి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మనం తాటి బెల్లం కాఫీ షాప్ ప్రారంభోత్స వానికి మున్సిపల్ చైర్మన్ హాజరై షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా యాజ మాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్స్ మౌలానా, మీర్ తాహేర్ అలీ, రవి కుమార్, టి.వెంకటేష్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు




**యాలాల్ నవంబర్ 25 ప్రజా జ్యోతి**

యాలాల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గిరి సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. యాలాల మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యుల అక్బర్ బాబా డైరెక్టర్ గోనే శ్రీనివాస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాపోలు నాగయ్య అశోక్ నాయి యు శేఖర్ భూర్నపురి నర్సింలు మైను తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**పరిగి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా ప్రజలకు బ్లడ్ కోసం స్పందిస్తున్న యువశక్తి ఫౌండేషన్ వికారాబాద్ జిల్లా పరిగి మండలానికి చెందిన నర్సింలు అనారోగ్యం కారణంగా చికిత్స నిమిత్తం పాలమూరు లోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా, చికిత్స కోసం శరీరంలో సరిపడారక్తం లేనందున రక్తం ఎక్కించుకోవలసిందిగా వైద్యులు తెలపారు. దీనితో నర్సిములు కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు ముదిరాజ్ ను సంప్రదించారు. వెంటనే తన గ్రూపు సభ్యుడైన రాఘవేందేర్ చేత రక్తదానం చేసి అండగా నిలిచారు. రక్తదానం చేసి తమకు అండగా నిలిచిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాగితాల మధు ముది రాజ్, వారి బృందానికి నర్సి ములు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, కరుణాకర్ రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే డాటా ఎంట్రీని వేగవంతం చేయాలి

**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 25(ప్రజా జ్యోతి):**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ గావించారు. డాటా ఎంట్రీకి సంబంధించి ఆపరేటర్లను అధికంగా నియమించుకొని డాటా ఎంట్రీని వేగవంతం చేయాలని ఆయన సూచించారు. డాటా ఎంట్రీ గాను అదనంగా కలెక్టరేట్ నుండి కంప్యూటర్లను పొందాలని కలెక్టర్ తెలిపారు. డాటా ఎంట్రీ ప్రక్రియ ఒకే గదిలో నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసు కోవాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు కలెక్టర్ సూచించారు. ముందుగా వికారాబాద్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి డార్మెంటరీ, వంటగది, బోజన శాలలో విద్యార్థినిలకు వడ్డించే భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.

## లగచర్లను సందర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 25( ప్రజా జ్యోతి):**

సోమవారం కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లెల శంకర్, నీలాదేవి లతో కలిసి లగచర్ల, రోటిబండ తండాలో జరిగిన సంఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రజల నుండి తగు సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ... జరిగిన సంఘటన దూరదృష్టకరమని, తమ సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, అధికారుల పై తిరగబడడం సరిఅయిన విధానం కాదని అన్నారు. సంఘటన జరిగిన పరిణామాల అనంతరం జరుగుతున్న విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సంఘటనలో లేని వారిని కూడా పోలీసులు అరెస్టు చేస్తున్నారని ప్రజలు కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా... ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పి దృష్టికి తీసుకు వెళ్తానని ఎవరు అధైర్య పడకూడదని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ తమ హక్కుల కోసం పనిచేస్తుందని, మీ బాధలు, సమస్యలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే ప్రభుత్వం భూ సేకరణ చేపడుతుందని, బలవంతంగా భూసేకరణకు పూనుకోదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లగచర్ల, రోటిబడ్డ తాండ, పోలేపల్లి, హకీంపేట్ లలో భూ సేకరణ వివరాలను రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ తో పాటు ఎస్సీ వెల్ఫేర్ అధికారి మల్లేశం, సంబంధిత అధికారులు ఉన్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్ట్ కు చేరుకున్న ఎస్సి ఎస్ టి కమిషన్ చైర్మన్ కు జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తదనంతరం మీడియా తో మాట్లాడారు.

## ఉచిత విద్య వైద్యం ఉపాధి కొరకు ధర్మ సమాజ్ పార్టీ ధర్నా






**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 25(ప్రజా జ్యోతి):**

ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు డిమాండ్స్ కొరకై సోమవారం ధర్నా నిర్వహించారు. వికారాబాద్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 5 డిమాండ్స్ ఉచిత నాణ్యమైన విద్య, ఉచిత నాణ్యమైన వైద్యం, ఉపాధి, ఒక ఎకరం భూమి, 200 గజాలలో నాలుగు గదుల ఇల్లు అమలు కొరకై ధర్నా చేయడం జరిగిందని ఆ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ తెలిపారు. ఈ ఐదు డిమాండ్లను ప్రజలకు కల్పించాలని గతంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కి మెమొరాండం ఇవ్వడం జరిగిందని, మండలాల్లో ఎమ్మార్వోలకు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ మెమొరండం పై ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిస్పందన రాని కారణంగా సోమవారం ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఐదు డిమాండ్స్ అమలు జరగకపోతే ప్రభుత్వం ముందు ముందు తీవ్ర పరిణామాలను ఎదుర్కొం టుందని జిల్లా కన్వీనర్ రవిందర్ మహారాజ్ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ధర్మ సమాజ పార్టీ కో కన్వీనర్లు మల్లికార్జున్, వెంకటేష్, వివిధ మండలాల కన్వీనర్లు వెంకటేష్, శేఖర్, శివ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చక చక నిమ్జ్ రోడ్డు పనులు విద్యుత్ వెలుగులతో రోడ్డు జిగేల్

**జహీరాబాద్, నవంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం నిమ్జ్ పరిశ్రమల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు విద్యుత్ దీపాలతో మెరిసిపోతుంది. జహీరాబాద్ ప్రాంతంలోని జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి ( నిమ్జ్ ) ప్రాంతానికి మౌలిక వసతుల కల్పనలో భాగంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం రెండు వైపులా రోడ్డు పనులు తుది దశకు చేరు కున్నాయి. జహీరాబాద్ మండలం హుగ్గేల్లి నుంచి ఝరాసంగం మండలం బర్దిపూర్ శివారు వరకు రూ.100 కోట్ల తో 9 కిలోమీటరులు వంద అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మిస్తున్నారు. ఇప్పటికే రోడ్డు మధ్యలో డివైడర్ పనులు పూర్తి చేశారు. రోడ్డు మార్గంలో అక్కడక్కడ 13 చోట్ల వంతెన నిర్మించారు. హుగ్గెల్లి క్రాస్ రోడ్ నుంచి కృష్ణాపూర్, మాచునూర్, బర్దిపూర్ వరకు నిర్మించిన రోడ్డు మధ్యలో సుమారుగా 400 స్ట్రీట్ స్తంభాలను ఏర్పాటు చేశారు. వాటికి విద్యుత్ దీపాలను అమర్చారు. ట్రయల్ రన్ కోసం రాత్రి ఆన్ చేశారు. దీంతో రోడ్డు మార్గం విద్యుత్ కాంతులతో జిగేల్ మంటుంది. హుగ్గెల్లి నుంచి బర్దిపూర్ వరకు రైతులు వెళ్లే మార్గాలు నిర్మించలేదు. రైతులు వెళ్లే రోడ్డు మార్గాలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని బర్దిపూర్, మాచునూర్, కృష్ణాపూర్ రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రోడ్డు నిర్మాణం కోసం రైతుల నుంచి 65 ఎకరాల భూమిని సేకరించారు. రోడ్డులో భూములు కోల్పోయిన ఒక్కొక్క రైతుకు ఇంటి నిర్మాణం కోసం స్థలం, ఉద్యోగ హామీ పత్రాన్ని ఇప్పటివరకు ఇవ్వలేదని తక్షణమే వాటిని ఇవ్వాలని రైతులు ప్రభుత్వానికి కోరారు. ఇప్పటికే నిర్మాణమైన రోడ్డుపై పొట్టి పల్లి, ఎల్గోయి, బర్దిపూర్, చిలేపల్లి, చిలేపల్లి తండా తదితర ప్రాంతాల ప్రజలు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.

# అధికారం ఉన్న లేకున్నా ప్రజా సమస్యల పై పోరాడుతా

**-నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**

**నారాయణఖేడ్ (ప్రజాజ్యోతి న్యూస్)**

అధికారం ఉన్న లేకున్నా నిత్యం ప్రజా సమస్యలకై పోరాడుతానని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సంజీవన్ రావు పేట్ గ్రామానికి చెందిన సాబా బేగం ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 23,500 రూపాయలు మరియు సిర్గాపూర్ మండలం బొక్కస్ గామ గ్రామని చెందిన లక్ష్మణ్ 25,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి , అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరంలోనే ఇచ్చిన హామీలను ఎగ్గొట్టిందని అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత మొదలైందని అన్నారు. ప్రజలందరూ కేసిఆర్ ప్రభుత్వం పరిపాలన గుర్తు చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాజా




మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, తాజా మాజీ ఎంపీటీసీ భూపాల్, అజా మాజీ సర్పంచ్ విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పోచయ్య, శ్రీధర్ పటేల్, నాయకులు సత్యం, గణపతి, దస్తగిరి తదితరులు ఉన్నారు.

# పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి లేని యెడల చర్యలు తప్పవు





**-నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్:**

పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని లేనియెడల అధికారుల పైన చర్యలు తప్పవని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నగల్ గిద్ద మండల పరిధిలోని సక్రు నాయక్ తండలో గల ప్రాథమిక పాఠశాలను ఆకాస్మిక తనిఖీలు చేసారు. అనంతరం పాటశాల లోని క్లాస్ రూమ్ లు మరియు పాఠశాల ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉన్నాయా లేవ అని చూశారు, మరియు పాఠశాల లో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు అని మరియు విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు త్రాగు నీటి సమస్య ఉందా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు, పాఠశాల ముందు మరియు మరియు చుట్టూ పక్కల పరిసరాలలో పరిశుభ్రంగా లేదని మరియు పాఠశాల పక్కనే పశువుల పేడ ను అక్కడనే వేయడం ఎమ్మెల్యే చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు, పేద విద్యార్థులకు ఇబ్బందిగా లేకుండా తాండ పంచాయతీ కార్యదర్శి ఫోన్ కాల్ చేసి వీలైనంత త్వరగా పాఠశాల పరిధిలో శుభ్రంగా చేయాలని బాత్రూం లకు కావలసిన మరమ్మత్తులను చేయించాలని ఆదేశించారు. అలాగే పాఠశాలలో వంట చేసే వారికి కూడా వంటశాలను శుభ్రంగా ఉంచాలి అని మరియు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఉపాధ్యాయులకు మరియు పంచాయతీ కార్యదర్శి తండ లోని విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు గ్రామ ప్రజలకు పిలిపించి పాఠశాల ఆవరణలో బట్టలను ఉతకడం గానీ పశువులను అక్కడ తీసుకొచ్చి నీటి ట్యాంకు వద్ద వాటిని స్నానం చేయడం గానీ వాటికి నీటిని త్రాగించడం గాని చేయకుడదని వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని వారికి అర్థమయ్యే విధంగా వారికి చెప్పాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి, సిద్ధారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకిలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**సిర్గాపూర్ నవంబర్ 25(ప్రజాజ్యోతి):**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల జిల్లా పరిషృత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక పక్షాన నిర్వహించిన చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ టెస్టో మండల స్థాయి నుండి జిల్లాకు ఆంగ్లమాధ్యమంలో వి.ప్రేమ్ దాస్ సిర్గాపూర్ జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల, నల్లవాగు టిఎస్ డబ్ల్యూ.ఆర్.ఎస్ బి.కుమార్ సింగ్, సిర్గాపూర్ టి.టి.డబ్ల్యూ.ఆర్.ఎస్ ఎం.శృతి, తెలుగు మాధ్యమంలో జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల ఎన్.వైష్ణవి, ఎండీరియాజ్ .జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల వాసర్, కేజీబీవీ సిర్గాపూర్ జె.భూమిక ఎంపికయ్యారు. వీరికి సంగారెడ్డి రాష్ట్ర స్థాయి పరీక్ష నిర్వహించ బడును. ఈ కార్యక్రమంలో నిర్వాహాకులు కె.వరప్రకాశ్, గురునాథ్ వ్యవహరించారు. బి.విఠల్,వెంకట్ రాథోడ్, బి.రాములు, ఎల్.శ్వేత, ఏ.నవనీత, ఎల్.గీత పాఠశాల పక్షాన విద్యార్థినీ విద్యార్థులను తీసుకువచ్చి పరీక్షలు రాయించారు. వీరికి మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ పార్టీ సిపేశన్ ధ్రువపత్రాలు మరియు జిల్లా స్థాయికి ఎంపికైన వారికి ధ్రువపత్రాలు అందజేశారు.

# పారిశుద్ధ్య పనుల పరిశీలించిన ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్



**నారాయణఖేడ్**

ముస్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను సోమవారం నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర థియేటర్ సమీపంలో, శ్రీ ముత్యాల పోచమ్మ దేవాలయం మరియు మహాంకాళి దేవాలయం ప్రాంతాల్లో పరిశుభ్రత పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట వెంకటేష్, చంద్‌పాషా, ముస్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# కరెంటు తీగలతో రైతుల ప్రాణాలు అరచేతిలో

**- పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**- రైతు జల్లి కుమార్ ఆవేదన**



**మనోహరాబాద్, నవంబర్ 25 ( ప్రజా జ్యోతి )**

మండలంలోని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రోజురోజుకు ఎక్కువైతుందని దళిత రైతు జల్లి కుమార్ ఆరోపిస్తున్నారు. 11 కెవి విద్యుత్ తీగలో తమ పొలంలో తీగల కింద నుంచి తన పొలం సాగు చేసుకోలేక పోతున్నామని రైతు వాపోతున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించు కోకుండా మా వద్ద ప్రభుత్వంతో వచ్చిన విద్యుత్ స్తంభాలేవంటూ సమాధానం చెబుతున్నారని దళిత రైతు జల్లి కుమార్ వాపోయారు. ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుంటూ ప్రజలకు మేలు చేయను అధికారులు ఎందుకని రైతు ప్రశ్నిస్తున్నారు.ఇలాగైతే విడిచిపెట్టి రోడ్లపై బిక్షాటన చేయాల్సిందే అని విద్యుత్ అధికారులపై మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులకు బుద్ధి జ్ఞానం ఉంటే వెంటనే 11 కెవి విద్యుత్ లైన్ స్తంభాలు ఏర్పాటు చేసి రైతులకు మేలు చేయాలని కొండాపూర్ గ్రామానికి చెందిన జల్లి కుమార్ రైతు అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శారీరక శ్రమ తగ్గుదలతో మధుమేహం వచ్చే అవకాశం






-గురుకుల విద్యార్థులకు మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సులో క్లబ్ జిల్లా కార్యదర్శి ఆకుల రాంబాబు

**అందోలు, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):**

మధుమేహ వ్యాధిపై జోగిపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందోల్ గురుకుల పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో శారీరక శ్రమ తగ్గుదలతో మధుమేహం వచ్చే అవకాశం ఉంటుందని క్లబ్ జిల్లా కార్యదర్శి ఆకుల రాంబాబు అన్నారు. ప్రోగ్రాం చైర్మన్, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి ఆకుల రాంబాబు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు మధుమేహ వ్యాధిపై లక్షణాలు, నివారణ జాగ్రత్తలను ఆయన విద్యార్థులకు వివరించారు. శారీరక శ్రమ తగ్గుదలతో మధుమేహం వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కళ్ళు మసకగా కనబడటం, బరువు తగ్గడం, ఎక్కువగా దాహం వేయడం లాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతిరోజు నడక, యోగా వంటి వ్యాయామాలు చేయాలన్నారు. తగినంత నిద్రతో కూడా మధుమేహం నియంత్రణ చేయవచ్చా అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి హెచ్ బి ఏ 1 సి పరీక్షలు చేయించుకొని చక్కర స్థాయిలను తెలుసుకోవచ్చు అన్నారు. మధుమేహం గురించి మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శులు డాక్టర్ కే. అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, జోన్ చైర్మన్ తోట్ల రామకృష్ణ, క్లబ్ జోగిపేట అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కోశాధికారి జి. సంతోష్, సభ్యులు పి. సంతోష్, ఎం. రాజు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ తెలియజేస్తూ అశ్వత్థ పత్రం పైన డా బి ఆర్ అంబేద్కర్ మరియు పార్లమెంట్

– రాజ్యాంగ చిత్రం వేసిన గుండు శివకుమార్

**నారాయణఖేడ్:**



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నారు. 1949లో ఇదే రోజున (నవంబర్ 26) భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఇవాళ్టికి 75 ఏళ్లు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నారు. 1949లో ఇదే రోజున(నవంబర్ 26) భారత రాజ్యాంగానికి రాజ్యాంగ సభ ఆమోదం తెలిపింది. అందుకే ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. నవంబర్ 26ను నేషనల్ లా డే.. లేదా ..సంవిధాన్ దివస్‌గానూ పిలుస్తారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. దేశ ప్రజలందరికీ న్యాయం , స్వేచ్ఛ ,సమానత్వం , సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 , నవంబర్ 26 న ఆమోదించబడిన సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అశ్వత్థ పత్రం పైన డా బి ఆర్ అంబేద్కర్ మరియు పార్లమెంట్, రాజ్యాంగ చిత్రం,జాతీయ చిహ్నం ఇలా చిత్రాలను నారాయణఖేడ్ పట్టణానికి చెందిన గుండు శివ కుమార్ లీఫ్ ఆర్టిస్ట్ తన అభిమానానికి చాటుకున్నారు.

## కరాటే పోటీలో జాతీయ స్థాయికి ఎంపికైన ఎస్.కె ఇస్మాయిల్




**జహీరాబాద్, నవంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**

పెద్దపల్లి జిల్లాలో జరిగినటువంటి అండర్ 17 ఇయర్స్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో జాతీయ స్థాయికి ఎన్నికైన ఝరాసంగం మండల్ స్కూల్ విద్యార్థి ఎస్.కె ఇస్మాయిల్ బంగారు పతకం సాధించడం జరిగింది.ఈ విద్యార్థి డిసెంబర్ నెలలో ఢిల్లీ జరగబోతున్న జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాల్గొనడం జరుగుతుంది. విద్యార్థిని స్కూల్ ప్రిన్సిపాల్ బేనావతి కరాటే మాస్టర్ సిద్దు స్వామి చందర్ మాస్టర్ శంకర్ మాస్టర్ సతీష్ గౌడ్ అభినందించడం జరిగింది.

## చరవాణీలు..అందజేత

**పాపన్నపేట,నవంబర్ 25(ప్రజాజ్యోతి):**

చరవాణి అపహరణకు గురైన వెంటనే ప్రజలు స్థానిక ఠాణాలో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో ఫోన్లు పోగొట్టుకున్న ముగ్గురి బాధితుల చరవాణి లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. సోమవారం వారికి ఠాణాలో అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ చేసినట్లు తెలిపారు.

# ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీలు చేసిన ఎమ్మెల్యే

**నాగల్ గిద్ద నవంబర్ 25(ప్రజాజ్యోతి):**



సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండల పరిధిలోని సక్రు నాయక్ తండలో గల ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలోని క్లాస్ రూమ్ము మరియు పాఠశాల ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉన్నాయా లేవ అని పరిశీలించారు. పాఠశాలలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, త్రాగు నీటి సమస్య ఉందా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ముందు, చుట్టూ పక్కల పరిసరాలు పరిశుభ్రంగా లేదని, పాఠశాల పక్కనే పశువుల పేడలు వయ్యడం ఎమ్మెల్యే చూసి విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని తాండ పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి వీలైనంత త్వరగా పాఠశాల పరిధిలో శుభ్రంగా చేయ్యాలని మరుగు దొడ్లకు కావలసిన మరమ్మత్తులను చెయ్యించాలని ఆదేశించారు. అలాగే పాఠశాలలో వంట చేసే వారితో మాట్లాడి వంటశాలను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి అన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు, పంచాయతీ కార్యదర్శికి తండాలోని విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు పిలిపించి పాఠశాల ఆవరణలో బట్టలను ఉతకడం కానీ, పశువులను అక్కడ తీసుకొచ్చి నీటి ట్యాంకు వద్ద వాటిని స్నానం చెయ్యడం కానీ, వాటికి నీటిని త్రాగించడం కాని చెయ్యకూడదని వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని వారికి అర్థమయ్యే విధంగా చెప్పాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగల్ గిద్ద మండల ఎంఈఓకి ఫోన్ చేసి తండాలో పాఠశాలను ఒకసారి వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే ఆ సమస్యను పూర్తి చెయ్యాలని ఎమ్మెల్యే వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పండరి రెడ్డి, సిద్ధారెడ్డి, మాజీ ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

# భూంపల్లి మండలానికి 70 లక్షల ఎన్ ఆర్ జి ఎస్ నిధులు మంజూరు

**సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :**




అక్బర్ పేట భూంపల్లి మండలం కు 70 లక్షల రూపాయలు ఎన్నార్జి నిధుల మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు సోమవారం అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తిగా ముందే రాష్ట్ర మంత్రివర్యులు దుబ్బాక ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిధులను కేటాయించడం సంతోషకరమన్నారు గ్రామాల అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుంది అని తెలిపారు.అక్బర్ పేట భూంపల్లి మండలానికి 70 లక్షల రూపాయలు ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు సిసి రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్ మరియు అంగన్వాడీ బిల్డింగ్ మంజూరు ఇచ్చినందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. భూంపల్లి గ్రామానికి 20 లక్షల రూపాయలు, తాళ్లపల్లి గ్రామానికి 20 లక్షల రూపాయలు, ఖాజీపూర్ గ్రామానికి 10 లక్షల రూపాయలు, బేగంపేట గ్రామానికి 5 లక్షల రూపాయలు, వీరారెడ్డిపల్లి గ్రామానికి 5 లక్షల రూపాయలు సీసీ రోడ్లు మరియు డ్రైనేజీకి మంజూరు ఇచ్చినారు అని తెలిపారు. అలాగే తాళ్లపల్లి గ్రామానికి అంగన్వాడి బిల్డింగ్ కు 8 లక్షల రూపాయలు, చిట్టాపూర్ స్కూల్ శానిటేషన్ గురించి 2 లక్షల రూపాయలు మొత్తం 70 లక్షల రూపాయలు మంజూరు ఇచ్చినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లనగారి సురేందర్ రెడ్డి, ఉద్దమారి సతీష్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణకు సామాజిక శక్తులు నడుం బిగించాలి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

భారతదేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, ఆ రాజ్యాంగమే దేశ సమఖ్యత సమగ్రతలను నిలబెడుతుందని ఆ రాజ్యాంగ రక్షణకు సామాజిక శక్తులు నడుం బిగించాలని దళిత హక్కుల పోరాట సమితి సిద్దిపేట జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ అన్నారు. అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం( ఎ ఐ డీ ఆర్ యం) 2వ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ సోమవారం రోజున సిపిఐ జిల్లా కార్యాలయం ఎల్ల గురువారెడ్డి భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సామ్యవాద సోషలిస్టు భావాలను సంతరించుకుందని చెప్పారు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నిర్మాణ బాధ్యులు గడిపే మల్లేష్ మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రతల కోసం లౌకిక విలువల కోసం నేటి యువతరం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.. రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం ఫెడరలిజం సామాజిక న్యాయం లౌకికత్వం నాలుగు మూల స్తంభాలను కాపాడుకోవాలని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం మతం భాషా ప్రాంతం అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన చెప్పారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భావన కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసనల్లోని బిజెపి ఆ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని సామాజిక శక్తులు అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనగిరి శంకర్ గారు, ములుగు అపర్ణ, బోయిని స్రవంతి, పొన్నాల రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటకు మంజూరు అయిన నిధులను రద్దు చేస్తున్నారు

## -మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రజాజ్యోతి:

క్యాంపు కార్యాలయంలో సోమవారం 104 మందికి 25 లక్షల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతు నియోజకవర్గం లో ఇప్పటి వరకు 9800 మందికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఆర్థిక సహాయం అందించామన్నారు.సిద్దిపేట అభివృద్ధి ని అడ్డుకుంటే రద్దు చేసిన పనులు ఇవ్వకుంటే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అసెంబ్లీ లో కొట్లాడుతా అవసరం అవుతే కోర్టు కు వెళ్తా అన్నారు ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రజా ఆరోగ్యం నిర్వీర్యం అయిందన్నారు.నేను పోను బిడ్డో సర్కారు దవాఖాన కు అనే మాట ప్రజల్లో మళ్ళీ మొదలైందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి ల్లో మందులు , కేసీఆర్ కిట్స్ న్యూట్రిషన్ కిట్లు ఇవ్వడం బంద్ చేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం నిర్వీర్యం చేస్తుంది.అన్నారు రూ 24 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేస్తే దాన్ని రద్దు చేసి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి కి తరలించారు. అన్నారు సిద్దిపేట ప్రజల ప్రాణాల కాపాడటం లో నేను మంజురు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది.అన్నారు. ప్రజల ఆరోగ్యం కొరకు వెయ్యి పడకల ఆసుపత్రి మంజూరు చేస్తే పనులు అర్ధంతరంగా ఆపారు. అన్నారు రూ 200 కోట్ల రూపాయల



రోడ్డు పనులు రద్దు చేసి మంత్రి సీతక్క ములుగుకు తీసుకపోతున్నారు. అన్నారు సిద్దిపేటకు మంజూరు అయిన నిధులను రద్దు చేస్తున్నారు. అన్నారువెటర్నరీ కళాశాల రద్దు చేశారు. అని గోదావరి జలాలు, రైలు, సుడా చేసి సిద్దిపేట ను అగ్రగామిగా నిలుపామన్నారు అన్ని రంగాల్లో సిద్దిపేట అభివృద్ధి చెందిందిఅన్నారు. సిద్దిపేట అభివృద్ధి అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఎంమొహం పెట్టుకొని తిరుగుతారు. అని విమర్శించారు. ఆనాడు ప్రతిపక్షం లో ఉండి మన అభివృద్ధి ని చూసి, కండ్లలో నిప్పులు పోసుకున్నారు..నేడు నిధులకు మోఖాల్లు అడ్డు పెడుతున్నారు. అన్నారు సిద్దిపేట అభివృద్ధి కోసం, ప్రజల కోసం ఏ పోరాటం కు అయినా సిద్ధమే. అన్నారు

# ధాన్యం కొనుగోలులో అలసత్వం వహించరాదు: కలెక్టర్



కోహెడ నవంబర్ 25( ప్రజా జ్యోతి)



ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి హెచ్చరించారు.చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు.సంబంధిత అధికారులతో కలిసి కోహెడ మండలం శనిగరం గ్రామంలో.. వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. తేమ శాతాన్ని పరీక్షించారు.తేమ శాతం రాగానే లారీలలో లోడ్ చేయించాలని సెంటర్ అధికారులకు తెలిపారు. లారీలలో సీరియల్ వారిగా లోడ్ చేస్తున్నామని..,ఇప్పటి వరకు సగానికిపైగా వరి కొనుగోలు పూర్తయిందని పది రోజులలో పూర్తి చేస్తామని సెంటర్ అధికారులు కలెక్టర్కు తెలిపారు. అందరూ అధికార సమన్వయంతో ధాన్యం కొలుగోలు వేగంగా పూర్తి చేసి 48 గంటల్లోగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, గ్రామంలోని గల వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. వసతి గృహంలో మరుగుదొడ్ల సౌకర్యం నీటి వసతి మరియు కొండ ప్రాంతం పక్కన ఉన్నందున వర్షం కురిస్తే నీరు వసతి గృహం ఆవరణలో పెద్ద మొత్తంలో చేరుతుందని విషయాన్ని బిసి సంక్షేమ అధికారి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆవరణ మొత్తం కలియ తిరిగారు. వంటగది మరియు సరుకుల స్టోర్ గదిని పరిశీలించారు, ఇంజనీరింగ్ అధికారులు వచ్చి మీకు కావలసిన వాటిని పరిశీలించి ఎస్టిమేట్ వేసి ఇస్తే ప్రాధాన్యం ప్రకారం ఒక్కొక్కటిగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. డిఆర్డిఏపీడి జయదేవార్య, ఏపీఎం తిరుపతి, తహసిల్దార్ సురేఖ తదితరులున్నారు.

# చెక్కులు..అందజేత



పాపన్నపేట,నవంబర్ 25(ప్రజాజ్యోతి):

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం కాంగ్రెస్ నాయకులు పాపన్నపేటలో పంపిణీ చేశారు.ముగ్గురికీ ఈ చెక్కులు అందజేశారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిటలాక్షప్ప, మాజీ ఎంపిటిసిలు ఆకుల శ్రీనివాస్, బొల్లి మల్లయ్య, మాజీ కో ఆప్షన్ గౌస్, హస్తం నాయకులు, కార్యకర్తలు నరేందర్ గౌడ్, ఖలీమ్, కిషన్ రెడ్డి, కుమ్మరి పోచయ్య,ఆబేద్ హుస్సేన్, లక్ష్మణ్, విఠల్, చోటు, లాలయ్య, దుర్గేష్ తదితరులు ఉన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ



సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :

పేద ప్రజల సంక్షేమం కోసం బిజెపి పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దేవరాజు అన్నారు. మిరుదొడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధిత కుటుంబాలు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకు వెళ్లడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులను మంజూరు చేయిం చడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కానుగంటి శ్రీనివాస్, మల్లేశం, రమేష్ పలువురు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నేడు రాజక్కపేటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దుబ్బాక మండలం రాజక్క పేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 26న ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని అంబేద్కర్ విగ్రహదాత, రాజకపేట మాజీ సర్పంచ్ బిట్ల వెంకటేశ్వర్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావు తో పాటు అంబేద్కర్ యువజన సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎస్సీ ఎస్టీ మెంబర్, గుర్రాల శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ కంజుమర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కుంభాల రవి పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

అడ్డాకుల, నవంబర్ 25 (ప్రజా జ్యోతి :



దేవర కద్ర మండలం అడవి అజిలా పూర్ గ్రామంలో పోతు రాజు, కోట మైసమ్మ, విగ్రహం, తంగేళ్ల మైసమ్మ, బొడ్రాయి (నాభిషిల) విగ్రహల ప్రతి ష్టాపన, పూజ కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం పాల్గొని పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నూతన గృహ ప్రవేశాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పై ధాడులను తీవ్రంగా ఖండిస్తున్న డాక్టర్ ప్రేమ్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 25:



డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్ట్ ల పై దాడులను తీవ్రంగా ఖండిస్తున్న అని సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో అన్నారు. ప్రభుత్వాన్నికి ప్రజలకు మధ్య వారధి గా ఉంటు, నిజా నిజాలను చెరవేస్తున్నా మీడియా పై దాడి చెయ్యడం అంటే మనమీద మనమే దాడి చేసుకుంటున్నట్లు అని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని వ్యవస్థ లోని లోపాలను ఎత్తి చూపే అధికారం భాధ్యత మీడియా పై ఉందని, అలాంటి సమయాల్లో వారిని బెదిరించడం వారిపై ధాడిచేయడం సరికాదని జర్నలిజం మీడియా పై దాడి చెయ్యడం సిగ్గుచేటని మీడియా పై దాడి చేయడం అంటే మన మీద మనమే దాడి చేసుకున్నట్లు అని ఇలాంటి చర్యలు మళ్ళీ మళ్ళీ పునరావృతం అవ్వడం సభ్య సమాజానికి మంచిది కాదని తలవంపులు తెచ్చే విధంగా ఉన్నాయని డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో అన్నారు. అంత మాత్రమే కాకుండా ఎవరైతే జర్నలిస్టుపై దాడి చేయాలని చూసినారో అలాంటి వారిని వెంటనే పోలీస్ డిపార్ట్మెంట్ వారు అరెస్టు చేయాలని మాట్లాడడం జరిగింది.

## మాలల సింహగర్జనకు తరలి రండి.

-మాలల సింహగర్జన వాల్ పోస్టర్ విడుదల..

(ప్రజా జ్యోతి) వంగూరు నవంబర్ 25



డిసెంబర్ 1 తేది న హైద్రాబాద్ లో పేరెడ్ గ్రౌండ్ లోమాల మహానాడు, ఎస్సి వర్గీక రణ వ్యతిరేక పోరాట సమితి, ఆధ్వర్యంలో మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది, భారీ బహిరంగ సభ కు వెళదిగ తరలి వచ్చి విజయవంతం చేయాలని అచ్చంపేట డివిజన్ ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు పి శ్రీశైలం, పిలుపు నిచ్చారు... ఈ రోజు మాలల ముఖ్య కర్తల సమావేశం వంగూర్,మండల పరిధిలోని చౌదరి పల్లి మాజీ సర్పంచు తిర్మలే స్ ఇంటి దగ్గర నిర్వహించడం జరిగింది, సింహగర్జన వాల్ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్, ఎనుపోతుల అనిల్, మండరీ ప్రభాకర్, సాల్వది అంతయ్య, దొడ్డివిష్ణు. ఎర్ర తిరుమలేష్ సాల్వధి నందు, ముద్ద మల పాండు, కాలే చెన్నయ్య, దొడ్డి భగవంతు, నారాయణ పుల్ల య్య పెరుముల శివ పున్నంశ్రీశాలం, బీరం శ్యామ్ సుందర్, నారాయణ మబ్బు వెంకటయ్య మబ్బు అంజయ్య వర్ష వెంకటయ్య తదితరలు పాల్గొన్నారు

# అలరించిన భగవద్గీత కంఠస్థ పోటీలు





-ప్రపంచ మానవాళికి పూజనీయ గ్రంథం భగవద్గీత

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 25 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని శిరిడి సాయి - సత్యసాయి మందిరంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించి భగవద్గీత కంఠస్థ పోటీలు ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు,మరియు మలయాళ స్వామి భగవద్గీత భక్తమండలి సభ్యులు కొలిమి రాములు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి పూజనీయ గ్రంథము భగవద్గీత అని, విద్యార్థులు చిన్ననాటి నుండే భగవద్గీత శ్లోకాలను పఠించడం వలన వారిలో ఏకాగ్రత,జ్ఞాపకశక్తి, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ విద్యార్థులలో పెంపొందుతాయని అన్నారు. చిన్ననాటి బాలలు భగవద్గీత శ్లోకాలు పఠించడం పూర్వజన్మ సుకృతమని, మహాభాగ్యమని అన్నారు. అనంతరం ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు ఆలపించి చక్కటి ప్రతిభను కనబరిచినారు. భగవద్గీత కంఠస్థ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు: శిశు స్థాయిలో హర్షవర్ధన్ రెండవ తరగతి( శ్రీ సరస్వతి శిశు మందిరం) ప్రథమ స్థాయిలో, ఆశ్రిత యూకేజీ దయానంద విద్యా మందిర్ ద్వితీయ స్థాయిలో, రోషిని ఒకటవ తరగతి శ్రీ సరస్వతీ శిశు మందిర్ తృతీయ స్థాయిలో,ప్రాథమిక స్థాయి విభాగంలో నవిత ఐదవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రథమ స్థాయిలో,శరణ్య ఐదవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ద్వితీయ స్థాయిలో, మైత్రి ఐదవ తరగతి దయానంద విద్యా మందిర్ తృతీయ స్థాయిలో, మాధ్యమిక స్థాయి విభాగంలో డి భార్గవి ఏడవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రథమ స్థాయిలో, జైష్మి ఏడో తరగతి సాయి జ్యోతి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో, రజిత ఏడవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్వాట్ తృతీయ స్థాయిలో, ఉన్నత స్థాయి విభాగంలో మహాలక్ష్మి ఎనిమిదవ తరగతి దయానంద విద్యా మందిర్ ప్రథమ స్థానంలో, యు.మల్లేష్ సాగర్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో, కే. హాసిని ఎనిమిదవ తరగతి దయానంద విద్యా మందిర్ తృతీయ స్థానంలో, కళాశాల స్థాయి విభాగంలో హరికుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ స్థానంలో, శివ లీల అంబేద్కర్ పారామెడికల్ కళాశాల ద్వితీయ స్థానంలో గెలుపొందినారు. గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ ఒకటవ తేదీ పాలమూరు జిల్లా కేంద్రము విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగే జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి.భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పట్టణ కార్యదర్శి మల్లికార్జున్ రావు, భజరంగదళ్ ప్రఖండ ప్రముఖ పసుపుల భీమేష్, బి.రాహుల్,మూర్తి, వి. నాగరాజ్, అక్షయ్,నరేష్ కుమార్, నవీన్,న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చందూలాల్, రమేష్ రావు, కాలేశ్వర్, రవీందర్ రెడ్డి, శివారెడ్డి,రమేష్, కొలిమి రాములు, నాగప్ప, శివకుమార్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిషేధిత పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

నాగర్ కర్నూల్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి)



నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం టోబాకు (పొగాకు) ఉత్పత్తులైన సిగరెట్, గుట్కా ఉపయోగించడం వల్ల దుష్పరిణామాల అంశంపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు.పొగాకు వాడటం వల్ల 200 రకాల రసాయనాలు మానసిక శరీరం పైన దుష్పరిణామాలు ఏర్పడి కుటుంబాలు సమాజం చెడుదారి పడుతుందని వీటి వల్ల రోగాలు వచ్చి నోరు, పంటి, గొంతు, ఊపిరితిత్తులు, రక్తం క్యాన్సర్, వ్యాధులు సోకుతాయని, చెడు అలవాట్లకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు.ఇలాంటి అలవాట్ల వల్ల విద్యార్థులు యువత చెడిపోతున్నారని, ప్రభుత్వం చే నిషేధించబడిన టొబాకో ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల చదువు పట్ల శ్రద్ధ చూపకపోయే అవకాశం ఉందని, నిషేధిత పదార్థాలను ఉపయోగి ంచుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు ఉపాధ్యాయులు స్వరూపా రాణి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, దేవరాజు, శేఖర్, సంధ్య, జ్యోతి, హెల్త్ సూపర్వైజర్ వనజ, ఏఎన్ఎం రమాదేవి, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 43 ఫిర్యాదులు.

నాగర్ కర్నూల్ జిల్లా

కలెక్టర్ బాదావత్ సంతోష్, సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (43 ) ఫిర్యాదులు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ గా కోనేటి పుష్పలత ప్రమాణ స్వీకారం





**-మున్సిపాలిటీ అభివృద్ధి నా కర్తవ్యం**

**-ఆదర్శవంతంగా మున్సిపాలిటీని చేసుకుందాం**

**జడ్చర్ల నవంబర్ 25 (ప్రజా జ్యోతి)**

జడ్చర్ల మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కోనేటి పుష్పలత సోమవారం అధికారికంగా మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించారు. మొదటగా కోనేటి పుష్పలతతో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ఆమె చైర్ పర్సన్ చైర్ లో కూర్చుని బాధ్యతలు స్వీకరించారు ఈ ప్రమాణ స్వీకారానికి మున్సిపాల్టీలోని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు హాజరై కోనేటి పుష్పలతకు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానాలు చేపట్టారు. ఈ సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా తనని ఎన్నుకున్న పాలకవర్గంలోని కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని వారు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధి తమ అభిమతం అని కౌన్సిలర్ల సహకారంతో స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అధికారుల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడతానని మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు ఉన్న సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతానని మున్సిపాలిటీలో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న తోటి కౌన్సిలర్లు ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే వాటిపై చర్చించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తనను జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి రుణపడి ఉంటామని జడ్చర్ల ప్రజల ఆశయానికి అనుగుణంగా ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రమాణ స్వీకారం లో మున్సిపల్ వైస్ చైర్మన్ పాలాది సారిక కౌన్సిలర్లు నవనీత చైతన్య శ్రీశైలమ్మ, జ్యోతి రెడ్డి,కోట్ల ప్రశాంత్ రెడ్డి,సతీష్,ఆలూరి శశికిరణ్,నందకిషోర్ గౌడ్ దేవా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పిట్టల మురళి నరసింహులు,నరసింహ యాదవ్,పరమటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి)**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 43 వినతులు వచ్చాయని అధికారులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి వినతులను తీసుకున్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులకు సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని, వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం,ఏవో చంద్రశేఖర్,జిల్లా అధికారులు ఉన్నారు.

# ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరించాలి:- జిల్లా ఎస్పీ డి జానకి

**జడ్చర్ల నవంబర్ 25 (ప్రజా జ్యోతి)**



పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా పోలీస్ సూపరిండెంట్ డి.జానకి స్థానిక పోలీసులను ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా నియోజకవర్గంలోని సోమవారం ఆమె నవాబుపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్ లో రికార్డుల మెయింటెనెన్స్ ను పరిశీలించారు. అలాగే పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదులు చేయడానికి వచ్చిన వారితో సంభాషించారు. తరచూ స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని , విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్ ఫైల్ ను సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయని ఎస్సై విక్రమ్ ను అడిగి తెలుసుకున్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్, సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఎస్సై గారికి సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ, పారదర్శక ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా యువ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**-బ్లడ్ దొరకక ఇబ్బంది పడ్డా పేట ఆశ వర్కర్ అరుణ**

**-బ్లడ్ దొరక యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించిన అరుణమ్మ**




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్25:**

నారాయణపేట జిల్లా కేంద్రం కోటకొండ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కనకయ్య రక్తహీనతతో పాలమూరు జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ అడ్మిట్ అవ్వడం జరిగింది. డాక్టర్స్ వెంటనే అతనికి ఏ పాజిటివ్ బ్లడ్ కావాలని నిర్ణయించడంతో దిక్కుతోచని స్థితిలో ఆమె యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మదును ఆశ్రయించడంతో వెంటనే స్పందించి క్షణాలో శివకుమార్ తో రక్తదానం చేయించి కనకయ్యకు జరిగింది. ఒక మనిషి ప్రాణాన్ని కాపాడటానికి ఆరోగ్యవంతమైన యువతి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు,జిల్లా ప్రెసిడెంట్ శివ, సతీష్, రమేష్ నాయక్, శిరీష,నందిని, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**(ప్రజా జ్యోతి )వంగూర్ నవంబర్ 25**

సర్వారెడ్డిపల్లి గ్రామంలో ఐకెపి ద్వారా వారిదాన్యం కోనుగోలు కేంద్రం కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్రావు ప్రారంభించారు ఆ గ్రేడ్ 2320/- రూపాయలు మరియు బి గ్రేడ్ 2300 రూపాయలు సోనా ధాన్యానికి 500 రు. లు బోనస్ వర్తిస్తుంది,మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ గ్రామ సంఘము అధ్యక్షురాలు సరిత కాంగ్రెస్ నాయకులు జనార్దన్ ,ఎమ్మార్వో మురళీ మోహన్ సార్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎంపిడిఓ విజయ భాస్కర్, ఏపిఎం చంద్రయ్య, సీసీ శంకర్, వివో ఏ విమల రైతులు పాల్గొన్నారు.

# కరాటే డు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నరేష్

**నాగర్ కర్నూల్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి)**

స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా మూడవ నరేష్ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో మీటింగ్ హాల్లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి వాజిద్ అలీ, కోశాధికారిగా మహేష్ లు ఎన్నికయ్యారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలోనే ఎన్నుకుంటామని అధ్యక్షుడు నరేష్ తెలిపారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర అబ్జర్వర్ గా తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ నుంచి జి. శ్రీపాల్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా అబ్జర్వర్ గా ఫుట్బాల్ కోచ్ వెంకట్ రాములు హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో వివిధ మండలాలకు చెందిన కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు వరి కోత మిషన్ దగ్ధం

నాగర్ కర్నూల్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి)



నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం యాపట్ల గ్రామంలో ప్రమాదవ శాత్తు వరి కోత మిషన్ దగ్ధమైన సంఘటన చోటు చేసు కుంది. సమాచారం అందు కున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పెను ప్రమాదం జరగకుండా మంటలను ఆర్పగా అప్పటికే వరి కోత మిషన్ దగ్ధంలో దాదాపు 9 లక్షల 30 వేల నష్టం జరిగి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆరెకటిక కుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



జడ్చర్ల నవంబర్ 25 (ప్రజా జ్యోతి)

బీసీల స్థితిగతులపై అర్జీల స్వీకరణ స్వీకరిస్తున్న సందర్భంలో పాలమూరు ఉమ్మడి జిల్లా నుండి ఆరెకటిక కుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రన్నీ సోమవారం హైదారాబాద్ లో నిర్వహించిన ఫిర్యాదుల సభలో బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు అఖిల భారతీయ అరెకటిక సమాజ్ తరుపున అందజేశారు. ఆరెకటిక సమస్యల గురించి డా మంగళగిరి శ్రీనివాసులు సవివరంగా తెలియపరిచారు. బీసీ కమిషన్ సందిస్తూ అరె కటికల సమస్యల పరిష్కారం కోసం మా వంతు సహకారం అందిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక అఖిల భారత ఆరెకటిక సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అత్తికారి మల్లేష్ మరియు మురారికార్ ప్రశాంత్, సంతోష్ కుమార్, దుర్గా ప్రసాద్, అరుణ్, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**-ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్**

పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ళ నిరంజన్ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన గణనలో కుల గణన చేపట్టాలని పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఒకేరోజు బిల్లు పెట్టి ఆగమేఘాలపై 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించిన బిజెపి సర్కారు బీసీలు ఏండ్లుగా పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు.పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దన్నోజు అరవింద్ చారి మాట్లాడుతూ బీసీల కోసం కేంద్రస్థాయిలో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయడం లేదని చట్టసభల్లో ఉద్యోగ ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని క్రిమిలేషన్ తొలగించి బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కుంభం మల్లేష్ గౌడ్, నేష లక్ష్మయ్య, తీగల భాస్కర్, శ్రీనివాసులు, నిరంజన్ యాదవ్, రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ను క్రీడ హబ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం





**-ఎస్ జి ఎఫ్ ఫుట్ బాల్ టోర్నీ ప్రారంభంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి**

**-జడ్చర్ల స్టేడియంలో 9 కోట్ల నిధులతో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తాం:-ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

జడ్చర్ల : నవంబర్ 25 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడ హబ్ గా మార్చడమే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అందులో భాగంగానే తెలంగాణలో క్రీడా పాలసీ తీసుకొచ్చి గ్రామీణ స్థాయి క్రీడాకారులను కూడా క్రీడల్లో భాగ్య స్వాములు చేసి స్పోర్ట్స్ కోటల్లో ఉన్న రెండు శాతం రిజర్వేషన్ కంటే అధికంగా పెంచి స్పోర్ట్స్ కోటాలో గ్రామీణ స్థాయి క్రీడాకారులకు ఉద్యోగాలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వివ్యుహరచనలు చేస్తుందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న 68 వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఎస్ జి ఎఫ్ అండర్ 19 ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శివసేన రెడ్డి హాజరై స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కలిసి క్రీడా పథకాన్ని ఆవిష్కరించి ఫుట్ బాల్ పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులు అతిథులకు మార్చి ఫస్ట్ వందన సమర్పణ చేశారు ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో స్పోర్ట్స్ పాలసీ ఏర్పాటు చేసి తెలంగాణలో స్పోర్ట్స్ ఆడితే తనకు ఉద్యోగం వస్తుందనే విధంగా తెలంగాణను ముందుకు తీసుకుపోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందని అందులో భాగంగానే ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం రాష్ట్రంలోని ప్రతి ఇంటి నుండి ఒకరు స్పోర్ట్స్ లో ఆడే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అందులో ప్రతి ఒక్కరు భాగ్య స్వాములు అవ్వాలన్నారు అందులో భాగంగానే గతంలో మాదిరిగానే ప్రతి పాఠశాలలో ప్రతిరోజు ఒక గంట స్పోర్ట్స్ అవర్ ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతున్నామని వచ్చే జనవరి నుండి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఒక గంట క్రీడల కొరకు కేటాయించడం జరుగుతుందని అద్దె విద్య పాలసీలోనే పొందుపరచ బోతున్నామన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు అవసరమైన వసతులు కల్పించడానికి రాష్ట్రపతి సిద్ధంగా ఉందని ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని శివసేనా రెడ్డి అన్నారు.జడ్చర్ల మినీ స్టేడియంలో 9 కోట్లతో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తాం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలో విద్యార్థులు క్రీడలలో ముందంజలో రాణించాలని త్వరలోనే క్రీడా పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టబోతున్నారని తెలిపారు.జడ్చర్ల కేంద్రంలోనీ డిగ్రీ కళాశాల మినీ స్టేడియం గ్రౌండ్ కి 9 కోట్ల నిధులతో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తానని అన్నారు. అథ్లెటిక్స్ క్రీడలు ఆడుకోవడానికి ఇండోర్ స్టేడియం కూడా మంజూరు చేయిస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో మినీ స్టేడియాన్ని క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులకు జాతీయస్థాయిలో ఆడెందుకు అన్ని విధాల తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కొనేటి పుష్పలత ,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి, వైస్ చైర్మన్ రాజు గౌడ్, ఇంచార్జ్ డి ఐ ఓ కౌసర్ జహన్ ఎం ఈ ఓ మంజులాదేవి పిడి రాష్ట్ర సంఘం అధ్యక్షుడు రామకృష్ణ కౌన్సిలర్లు సతీష్ రమేష్ కుమ్మరి రాజు రఘురాం ఫిజికల్ డైరెక్టర్ మోయిన్ విశ్రాంత ఉపాధ్యాయుడు పాండురంగ వెంకట్ రెడ్డి ఉమ్మడి పది జిల్లాల పిడీలు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నిఖిల్ రెడ్డి అల్వాల్ రెడ్డి, మహమ్మద్ మినహాజుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్ రహీముద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అలీముద్దీన్ తూడి అనిల్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, వంశీకృష్ణ, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టకుండా పత్తిని కొనుగోలు చేయాలి





**-మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**

నాగర్ కర్నూల్ (టౌన్), నవంబర్ 25 (ప్రజా జ్యోతి)

రైతులను ఇబ్బందులు పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు.సోమవారం తాడూరు మండల పరిధిలోని ఇంద్రకల్ గ్రామ గ్రామ శివారులో గల మణికంఠ జిన్నింగ్ మిల్ లో పత్తి కొనుగోలును పరిశీలించారు.ఈ సందర్భంగా పత్తి కొనుగోళ్లలో ఇబ్బందులు పడుతున్నామని మాజీ ఎమ్మెల్యేకు ప్రజలు తెలపడంతో వెంటనే సిసిఐ అధికారులతో మాట్లాడి ఎలాంటి కొర్రీలు లేకుండా రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేసి వెంటనే ఆన్ లోడ్ చేయాలని సిసిఐ అధికారులకు సూచించారు.రైతులకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వకుండా కొర్రీలు పెట్టి పత్తి కొనుగోలు చేస్తే బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలు సందర్శించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఒక వైపు రైతులు పండించిన పంటలను అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా గాలికి వదిలేసిన ప్రభుత్వం విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం వద్దూరంగా ఉందని రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని గత 10 ఏళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేసీఆర్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో సబ్బండ వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా కొత్త కిషోర్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు

**- హజరైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.**

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :**

బోడుప్పల్ మాజీ వార్డ్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,బోడుప్పల్ అర్ కన్వెన్షన్ హాల్ లో కొత్త కిషోర్ గౌడ్ అభిమానులు నిర్వహించిన రక్తదాన శిబిరం,ఉచిత వైద్య శిబిరాన్ని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ కిషోర్ గౌడ్ బోడుప్పల్ గ్రామ పంచాయతీ నుండి వార్డ్ సభ్యుడిగా కార్పొరేషన్ లో కీలకమైన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ అండగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో తనవంతు కృషి చేశారని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత



స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ బోడుప్పల్ ప్రజలకు సేవా చేసే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని అన్నారు.జన్మదిన వేడుకల్లో బోడుప్పల్, పీర్జాదిగూడ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్,డిప్యూటీ మేయర్లు కొత్త స్రవంతి, కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కాలనీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ ఇంటి బిడ్డగా పని చేస్తా

**-చెరువులు, కట్టల అభివృద్ధి పేరుతో దోచుకున్న బిఆర్ఎస్ నాయకులు**

**-నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా**

**-30వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ**

**-ఈనెల 30న పాలమూరులో జరిగే సీఎం. రేవంత్ రెడ్డి మీటింగ్ విజయవంతం చేద్దాం**

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 25(ప్రజా జ్యోతి):**

తనను ఎమ్మెల్యేగా ఎన్నుకున్న వనపర్తి నియోజకవర్గ ప్రజల ఇంటిబిడ్డగా పనిచేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతానని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాడు కేవలం రూ.67 వేల కోట్ల రూపాయల అప్పు మాత్రమే ఉండిందని, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన తర్వాత రూ.7 లక్షల 20 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలు తీయించారని ఎమ్మెల్యే అన్నారు.నాడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్ కు రాకుండానే పాలన కొనసాగించేవాడని, నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ ఎల్లవేళలా సెక్రెటరీ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ఆదాయంలో అట్టి అప్పుకు వడ్డీ కడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని ఆయన అన్నారు.10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో వనపర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని చెరువులు కట్టలు అంటూ దోచుకున్నారే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు.కోట్ల రూపాయలు ఖర్చు చేసి వనపర్తి పట్టణంలో నిర్మించిన మినీ ట్యాంక్ బండ్లు నిరుపేదలకు ఏ విధంగా ఉపయోగపడతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.అదే ప్రజాధనాన్ని పట్టణంలోని అభివృద్ధి పనులకు ఖర్చు చేసి ఉంటే పట్టణం నేడు కళకళలాడుతూ ఉండేదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంటు, నిరుపేదలకు రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు,రాయితీ వంట గ్యాస్ సిలిండర్లు, రుణమాఫీ, రైతు భరోసా ఇలాంటి పథకాలను అమలు చేసి నిరుపేదలకు వెన్నుదన్నుగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందిరమ్మ కాలం నుంచి నిరుపేదలకు ఏం చేయాలో కాంగ్రెస్ పార్టీకి తెలుసునని ప్రాజెక్టులు కట్టడం ఇల్లు కట్టించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ముందంజలోనే ఉంటుందని ఎమ్మెల్యే సూచించారు.బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డును ఇవ్వబోతుందని, దాంతో అన్ని రకాల ప్రభుత్వ సేవా పథకాలను మనం పొందవచ్చునని ఆయన అన్నారు.10 సంవత్సరాలుగా నిరుద్యోగులను బిఆర్ఎస్ పార్టీ గాలికి వదిలేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 52,000 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.ప్రైవేట్ పరంగా సైతం స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలను స్థాపించి నిరుద్యోగులు అందరికీ ఉద్యోగ కల్పన కల్పిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే వేల సంఖ్యలో టీచర్ల భర్తీ చేపట్టామని త్వరలోనే మరో డీఎస్సీ ప్రకటించి టీచర్లను భర్తీ చేయబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళల అభ్యున్నతి కోసం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ క్రమంలోనే మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు, పాఠశాల విద్యార్థులకు డ్రెస్సులు తయారీ లాంటి కార్యక్రమాలను చేపట్టి మహిళలను కోటీశ్వరులు చేయబోతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే తెలిపారు.పింఛన్లు అందిస్తున్నామని చెప్పి పదేళ్లుగా పెండింగ్లో పెట్టిన అర్హతలు ఉన్న లబ్ధిదారులు అందరికీ అది త్వరలోనే పింఛన్ పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు..నాలుగు సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని లోకల్ బాడీ ఎన్నికల్లో సర్పంచ్,ఎంపీటీసీ,కౌన్సిలర్, జెడ్ పి టి సి లు అందరూ కాంగ్రెస్ పార్టీ వారే ఉండాలని కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చిన ప్రతి ఒక్కరిని మీరు గెలిపించాలని ఎమ్మెల్యే సూచించారు.ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందే తప్ప ముందుకెళ్లదని దయచేసి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా పాటుపడాలని ఆయన సూచించారు. తాగునీటీ పరిష్కరానికి రూ.73 కోట్లతో నిర్మాణాలు అమృత్ స్కీం ద్వారా వనపర్తి నియోజకవర్గంలో రూ.73 కోట్ల రూపాయలతో తాగునీటి అదనపు నిర్మాణాలను చేపడుతున్నామని, దాంతో భవిష్యత్తు 25 సంవత్సరాల వరకు తాగునీటి సమస్య రాకుండా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 379 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 3కోట్ల 79లక్షల 43వేల 964 కోట్ల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.అదేవిధంగా 229 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 44లక్షల 91వేల 500 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్, పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు సింగిల్ డైరెక్టర్లు అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

**-ఇంద్రేశం పంచాయతీ అధికారి సుభాష్ ఆధ్వర్యంలో కూల్చివేతలు**



**ప్రజాజ్యోతి/పటాన్ చెరు (నవంబర్25)**

బహుళ అంతస్తుల నిర్మాణాలలో నిబంధనలు అతిక్రమించి అక్రమ నిర్మాణాలు చేసిన అక్రమార్కుల భరతం పడతామని ఇంద్రేశం పంచాయతీ అధికారి సుభాష్ తెలిపారు, జిల్లా ఉన్నత అధికారాల ఆదేశాల మేరకు ఇంద్రేశం పంచాయతీలోని పిఎన్ఆర్, నవ్య కాలనీలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేయడం జరిగిందని తెలిపారు, కుల్చివేతల కార్యక్రమం నిరంతరం జరుగుతుందని, భవిష్యత్తులో అనుమతులు ఉన్నంత మేరకే నిర్మాణాలను కొనసాగించు కోవాలని బహుళ అంతస్తుల యజమానులకు తెలిపారు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మానసాదేవి హెూమం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్, ప్రగతి నగర్ లో పట్టాభి రామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణములోని గౌరీ శంకర స్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మానసాదేవి హెూమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ , బ్రహ్మశ్రీ డా శ్రీ మాడుగుల నాగఫణిశర్మ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాసం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్ , పిసిసి ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి , సెక్రెటరీ ధనరాజ్ యాదవ్ , అరవింద్ వెంకట్ రెడ్డి రంగారెడ్డి రాములు రవీందర్ తులసీదాస్ ఉమా జయ వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి )**



వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ శుబ కార్యాలు, నుతన వస్త్రాలంకరణ మరియు మొదటి పుట్టిన రోజు వేడుకల కార్యక్రమాలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సంధర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ మొదటి అంతస్తులోని సిపిఓ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

-సిపిఓ కార్యాలయాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు.

-షార్ట్ సర్క్యూట్ పై విచారణకు ట్రాన్సుకో,అగ్నిమాపక శాఖలను ఆదేశించిన కలెక్టర్.

-కలెక్టరేట్ లోని అన్ని శాఖల కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను తనిఖీ చేయాలని ఆదేశం.



సంగారెడ్డి, నవంబర్ 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో ఉన్న సిపిఓ కార్యాలయంలో సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలు సంబంధిత శాఖ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు వివరించారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ట్రాన్సుకో,అగ్నిమాపక శాఖలను ఆదేశించారు.ఘటనకు సంబంధించి అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి, షార్ట్ సర్క్యూట్ వెనుక ఉన్న కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని ట్రాన్స్కో, అగ్నిమాపక శాఖ కు సూచించారు.కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాల భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కార్యాలయాల్లో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అనేది పరిశీలించాలని ఇలాంటి సంఘటనలు కలెక్టరేట్లో పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# రవి నారాయణ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి వినతి



కుత్బుల్లాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి )

రవి నారా రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు. సాతాల గోపాల్ ఆధ్వర్యంలో. ఐడిపిఎల్ వాటర్ వర్క్స్. ప్రజావాణి కార్యక్రమంలో. జనరల్ మేనేజర్ . కాలనీలో ఉన్న మంచినీటి సమస్యలు వివరించి. మాకు గత నాలుగు నెలల నుండి. 10. రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా అవుతున్నది. కాలనీవాసులు తీవ్రంగా మంచినీటి సమస్య ఉన్నది అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.జనరల్ మేనేజర్ స్పందించి.ప్రతి నాలుగు రోజులకు ఒకసారి. మంచినీళ్లు సరఫరా చేయమని అధికారులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.ఉపాధ్యక్షులు. బి శ్రీనివాస్. కే పరమేష్. ఆర్గనైజర్. కే హనుమన్న.ఎస్ ప్రసాద్. బిక్షం. కే అనంతమ్మ. లక్ష్మి.నిర్మల. చంద్రమ్మ.తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట నవంబర్ 25 ప్రజా జ్యోతి

కేశంపేట గ్రామానికి చెందిన సిరిగిరి జంబులమ్మ నిరుపేద కుటుంబానికి చెందిన జంబులమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మృతురాలి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా కేశంపేట గ్రామానికి చెందిన గుండ్రాతి రమణయ్య గౌడ్ ఎల్ఐసి ఏజెంట్ మరియు సీనియర్ రిపోర్టర్ 5000 రూపాయలు తలసాని పవన్ కుమార్ రెడ్డి 3000 రూపాయలు మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మంచే కృష్ణయ్య గంజాయి దశరథం మారం వెంకటయ్య శ్రీరాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెన్స్ హెయిర్ స్టైల్ షాపును ప్రారంభించిన జనంపల్లి పురంధర్ రెడ్డి...

కూకట్ పల్లి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేక నంద నగర్ కాలనీ ప్రధాన రహదారి లో మెన్స్ హెయిర్ స్టైల్ నూతన షాపును సోమవారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కస్టమర్లకు అందుబాటులో ఉండి వారి ఇష్ట ప్రకారం ఎయిర్ స్టైల్ కటింగ్ చేసి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సరసమైన ధరలకు కస్టమర్లను ఆకట్టుకొని వ్యాపారాన్ని చేసుకోవాలని ప్రోపరేటర్ రవి నాయి రవికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, సూర్య నారాయణ, హొటల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్న ఎమ్మెల్యే...

-బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 6 నెలలకు ఒక్కసారి చెక్కులు పంపిణీ చేశారు...

-రికార్డులు చూసుకోవాలని హితవు...

-ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి

కూకట్ పల్లి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ విషయంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రెవెన్యూ అధికారులను భయపెట్టించుకుంటూ పనులు చేయించుకుంటున్నాడని, ఈ విధమైన వ్యవహారం ఎమ్మెల్యేకు తగదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించాడు. అధికారులు చెక్కులను పంపిణీ చేసే వరకు కూడా ఎమ్మెల్యే ఆగక పోవడం విడ్డురంగా ఉందని అన్నారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే తన నివాసంలో విలేఖరుల సమావేశంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల విషయం లో బాలానగర్ కూకట్ పల్లి తహసీల్దార్ లను మల్కాజిగిరి ఆర్డీఓ ను చెక్కులు అందజే యడంలో ఎమ్మెల్యే చేసిన బ్లాక్ మెయిల్, బెదిరింపులు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చెక్కులు అందిం చడంలో అధి కారులు అన్నీ సరిచేసుకుని పంపిణీ చేయాల్సిన అవసరం చాలా ఉందని, దానికి అను గుణంగానే అధికారులు వ్యవహ రించాల్సి వస్తుందని, దానికే ఏదో కొంపలు మునిగి పోయినట్లు ఎమ్మెల్యే ఉగిపోతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 6 నెలలకు ఒక్కసారి చెక్కులు వచ్చిన దాఖలాలు ఉన్నాయని, రికార్డులు తెప్పించుకుని చూసుకు వాల్సిందిగా సూచించారు.

# ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం మానుకోవాలి

-నిబంధనల ప్రకారమే చెక్కులు పంపిణీ చేస్తారు...

-కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులు ఆపితే మీరు గతంలో ఎలా ఇచ్చారు...

-సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు మానుకోవాలి...

-కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాస్తవపు ఆరోపణలు మానుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వచ్చినప్పటికీ కాంగ్రెస్ నేతల ప్రోద్భలంతో చెక్కులు ఇవ్వడం లేదని విమర్శిస్తూ మాట్లాడిన మాటలకు శేరి సతీష్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం మీడియాతో మాట్లాడుతూ తన మీద కోపంతో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆపకండి కూకట్ పల్లి నియోజకవర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేశారని ఆరోపించారు. మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా అధికారులు చెపుతున్నారు కానీ ఇవ్వడం లేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేయలేదా అని ప్రశ్నించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన మీరు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటుంటే మిమ్మల్ని ఎవరు అడ్డుకున్నారు ఏ విధంగానైనా మిమ్మల్ని ప్రోటోకాల్ విషయంలో ఇబ్బందులకు గురి చేశారు? అనవసరమైన ఎమోషనల్ మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం అస్థిరపరిచే విధంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. ప్రజల కోసం రాజకీయ పార్టీగా ప్రజాప్రతినిధిగా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది కానీ అబద్దాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి విప్ మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్ లపై విమర్శలు చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. నేడ్ను లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే ఏంఆర్వో ఆఫీసు దగ్గర ధర్నా చేస్తా అని స్పష్టం చేశారు. ఏనాడైనా తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో ధర్నా చేశావా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. 72 వేల మెజార్టీతో గెలిచానని జబ్బలు చరుచుకోవడం కాదు, మరి పార్లమెంట్ ఎన్నికల్లో ఆ 72,000 ఓట్లు ఎక్కడికి పోయాయయో చెప్పగలవా అని ప్రశ్నించారు. ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు. ఎవరు ఏమిటో అనేది భవిష్యత్తులో తెలుస్తుందని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, నియోజకవర్గం కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, నజీర్ బాయ్, అక్బర్, పిడికిలి గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత ల్యూసిడా చేతిరాత శిక్షణ

కుత్బుల్లాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి )

జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు. విద్యార్థులంత వినియోగించుకోవాలి - ప్రదానోపాధ్యాయుడు చంద్రయ్య. ఉచితంగా ఈ చేతిరాత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ వంపు.మల్లయ్య ను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.అందమైన చేతిరాత మంచి మార్కులను సాధించటానికి ఉపయోగ పడుతుందనీ గిరినగర్ ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయుడు (హెడ్ మాస్టర్) చంద్రయ్య అన్నారు. సోమవారం నాడు జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్, చేతిరాత నిపుణుడు వంపు. మల్లయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో ఉచిత ల్యూసిడ హ్యాండ్ రైటింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారం రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులు



మొదటి రోజు ఉత్సాహంగా పాల్గొని చేతిరాత పై అవగాహన పెంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్ర రెడ్డి, అనిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరు సగరులు...

**-సగర కులస్తుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతా...**

**-పిఏసి చైర్మన్ సే లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ...**

కూకట్ పల్లి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :

అన్ని కులాల అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాటుపడుతోందని, నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరైన సగరుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడతానని పిఏసి చైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు హరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో గల సగర సంగం కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనం ప్రారంభోత్సవానికి స్థానిక కార్పొరేటర్ రోజా దేవి రంగారావుతో కలిసి పిఏసి చైర్మన్, శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార ప్రభుత్వం అన్ని వర్గాల అన్ని కులాల శ్రేయస్సు కోసం పాటుపడుతోందని చెప్పారు. ప్రధానంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సగర కులస్తులతో తనకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని చెప్పారు. క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో సగర కులస్తులు వ్యవహరిస్తూ ఉంటారన్నారు. మిగతా కుల సంఘాలకు సగర సంఘ వారు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నిరంతరం తాను నియోజకవర్గ అభివృద్ధి పైనే దృష్టి పెడతానని అందులో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నానని చెప్పారు. గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధిని తాను ఎమ్మెల్యే అయిన తర్వాత చేపట్టి శేర్లింగంపల్లి నియోజకవర్గం ముఖచిత్రాన్ని అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్చి వేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ తనకు మద్దతు తెలిపి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు



ప్రజలకు రుణపడి ఉంటూ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సగర మహిళా సంఘం వారు మహిళకు టు శిక్షణ కేంద్రానికి కుట్టు మిషన్లు ఇవ్వవలసిందిగా అభ్యర్థించగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అలాగే సగర మహిళ భవనం నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తానని అరికెపూడి గాంధీ హామీ ఇచ్చారు. జగద్గిరిగుట్ట సగర సంగం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, జగద్గిరిగుట్ట సగర సంగం అధ్యక్షులు ఆస్కానీ కొండయ్య సాగర్, కోశాధికారి కొమ్ముల రాజేష్ సాగర్, సాగర సంగం రాష్ట్ర నాయకులు కే పి రామ్ సాగర్, కె.పి రాములు సాగర్, ఎం రాములు సాగర్, జి సత్యనారాయణ సాగర్ మరియు గౌరవ సలహాదారులు, సగర మహిళా సంఘం అధ్యక్షురాలు జి కుసుమసాగర్, కోశాధికారి సిహెచ్ జ్యోతి సాగర్, వార్డు కమిటీ సభ్యులు చంద్రమోహన్ సాగర్, యువజన సంఘం అధ్యక్షులు ఎం మురళి సాగర్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శేఖర్ సాగర్, కోశాధికారి సంపత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమం బి.ఆర్.ఎస్. పార్టీ సన్నాహక సమావేశం మేడ్చల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శంబిపూర్ రాజ

( ప్రజా జ్యోతి) మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25

వేదిక మేడ్చల్ జిల్లా బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయంలో, గండి మైసమ్మ తెలంగాణ సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో అనే నినాదంతో నిరాహార దీక్ష చేసి 15 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 29న అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివాస్ పేరుతో ఉత్సవాలు జరపాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించింది. ఈ కార్యక్రమం విజయవంతం కోసం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో రేపు అనగా 26వ తేదీన ఉదయం 11:00 గంటలకు గండిమైసమ్మ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు మాజీ బిఆర్ఎస్ ప్రెసిడెంట్లు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కావున రేపు జరిగే సన్నాహక సమావేశానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులంతా తప్పక హాజరై సమావేశాన్ని విజయవంతం చేయగలరు.




## విద్యుత్ అధికారి నాయక్ ను అభినందించిన పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం

**-మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి...**



కూకట్ పల్లి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :

విద్యుత్ ఏఈ గా బాధ్యతలు చేపట్టిన నాయక్ ను సోమవారం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కలిసి శాలువతో సత్కరించి అభినందించారు. బస్తి లో ఏర్పడే విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని చంద్రారెడ్డి నాయక్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.భగవంత రెడ్డి, మరేళ్ల. శ్రీనివాస్, అడెపు ప్రభాకర్, మొగుళ్ల కనకా రెడ్డి, పి.శంకర్ రెడ్డి, వనం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ధర్మ పాలనకు నిదర్శనం మహారాష్ట్ర విజయం

**- కిషన్ మోర్చా మండల అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్**



మొయినాబాద్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధర్మ పాలనకు నిదర్శనం మహారాష్ట్ర ఘన విజయం అని మొయినాబాద్ మండల్ కిషన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్ అన్నారు. సోమవారం ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధితో లక్ష్మీపతి యాదవ్ మాట్లాడుతూ... ప్రజలకు నరేంద్ర మోడీ పరిపాలనపై నమ్మకం వచ్చిందని. నరేంద్ర మోడీ తోనే దేశం అభివృద్ధి చెందుతుంది. అని 288 సీట్ల గాను 220 ఎన్డిఏకు కట్టబెట్టి అఖండ విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్ ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను పైన ప్రజలు నమ్మలేదని స్పష్టమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆయంలో ఉచిత బస్సు తప్ప .అంతా ఉత్తిదే అని లక్ష్మీపతి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మొయినాబాద్ కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్ తెలియజేశారు.

## మాలల సింహ గర్జనను విజయవంతం చేద్దాం

**- సమతా సైనిక్ దళ్ నాయకులు ఏర్పుల మల్లేష్**



**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):**

హైదరాబాద్ లో డిసెంబర్ 1 న జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేద్దామని సమతా సైనిక్ దళ్ నాయకులు ఏర్పుల మల్లేష్, మాచన్పల్లి రామ చంద్రయ్య, రామస్వామి అన్నారు. సోమవారం చేవెళ్ల మండలం దుద్దాగు గ్రామంలో సభకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మాలల ఆత్మగౌరవం, హక్కుల కోసం లక్షలాది మందితో జరిగే సభకు అధిక సంఖ్యలో మాలలు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల బాలికపై 25 ఏళ్ల వ్యక్తి అత్యాచార యత్నం

**- పోక్సో చట్టం ప్రకారం నిందితునికి 20 ఏళ్ల జైలు శిక్ష**

**- ఈ ఏడాది మార్చిలో గడ్డమల్లయ్యగుడలో ఘటన**

**యాచారం, నవంబర్ 25 (ప్రజాజ్యోతి)**



అభం శుభం తెలియని ఐదేళ్ల బాలికపై అత్యా చారానికి యత్నించిన గ్రామ పంచాయతీ కార్మి కునికి కోర్టు శిక్ష విధించింది. సోమవారం సిఐ నర సింహారావు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గుడకు చెందిన వరికుప్పల మహేష్ (25) కులం వడ్డెర, వృత్తిరీత్యా గ్రామపంచాయతీ కార్మికుడు. అయితే ఈ ఏడాది మార్చి 13న మహేష్ వాళ్ళ పక్కింటిలో 5 ఏళ్ల బాలిక ఒంటరిగా కనిపించడంతో అదే అదునుగా భావించి బాలికను బలవంతంగా మాయమాటలతో మభ్యపెట్టి ఇంటి పైకి తీసుకెళ్లి అత్యాచార యత్నానికి ఒడిగట్టాడు. దీంతో ఈ విషయమై బాధిత బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా మహేష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అయితే సోమవారం జిల్లా కోర్టు స్పెషల్ సెషన్సజడ్జి ఆరిశా కేసు పూర్వపరాలను పరిశీలించి కేసులో మహేష్ ను పోక్సో చట్టం ప్రకారం దోషిగా నిర్ధారించి నిందితునికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ. 25 వేల జరిమానా విధించినట్లు సిఐ పేర్కొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి..

**-వెంకటాద్రి ఏసి ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**

**నందిగామ, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):**

యువత స్వసక్తితో సొంత వ్యాపారాలు చేసుకోవడం ఆర్థిక ఎదుగుదలకు సంకేతం అని మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీ వెంకటాద్రి ఏసి ఫంక్షన్ హాల్ లో ప్రారంభించి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత వ్యాపారం ద్వారా తనకు తాను ఆర్థికంగా కూడా ఎదగటం అభినందనీయమని అన్నారు. మనిషి స్వశక్తితో తన కాళ్ళపై తను నిలబడి వ్యాపారం రంగంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తనిఖీ చేసిన రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి

**-సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ సస్పెన్షన్.**

**-కలెక్టర్ క్రాంతి వల్లూరు కి నివేదిక అందజేసిన అదనపు కలెక్టర్( రెవిన్యూ).**

**సంగారెడ్డి ,నవంబర్ 25 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

కొండాపూర్ మండలం ,గిర్మాపూర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే.గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమస్యల పై జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు చర్యలు చెప్పటారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమస్యలపై విచారణ జరపాలని అదనపు కలెక్టర్ మాధురి ని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ మాధురి సోమవారం ఉదయం గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో పలు సమస్యలను అదనపు కలెక్టర్ గుర్తించారు. పాఠశాల సమస్యలపై ప్రిన్సిపల్ పనితీరుపై పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్ వల్లూరు క్రాంతికి అదనపు కలెక్టర్ అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందించడం లేదని, పారిశుధ్య లోపం , పాఠశాల సమస్యలు పరిష్కరించడంలో ప్రిన్సిపల్ నిర్లక్ష్య వైఖరి గుర్తించినట్లు తెలిసింది. అదనపు కలెక్టర్ నివేదిక ఆధారంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ ను సస్పెండ్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పూర్తిస్థాయి విచారణ పూర్తయ్యే వరకు ప్రిన్సిపల్ హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా సంక్షేమ వసతి గృహాల వార్డెన్ లు ,సంక్షేమ గురుకులాల ప్రిన్సిపాల్ లు అవసరమైన ముందు జాగ్రత్తగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఎక్స్పైరీ డేట్ అయిపోయిన సరుకులు వాడొద్దని విద్యార్థులు ఆరోగ్యం పై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు .బియ్యంలో తెల్ల పురుగులు వస్తే ఆ బియ్యాన్ని వెనక్కు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

# యువత వ్యాపార రంగాలలో రాణించాలి





**- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్**

**- ఎంకె ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన భీమ్ భరత్**

**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):**

యువత వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండలం దామరగిద్ద రెవెన్యూ పరిధిలోని హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన మిర్జాగూడ గ్రామానికి చెందిన మల్లేష్, కుమార్, ఎం.కె రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పాల్గొని ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ. యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి వ్యాపార రంగాల్లో రాణించాలని అన్నారు. స్వయం ఉపాధి వలన ఇతరులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని కల్తీ లేకుండా రోడ్డుపై వచ్చే ప్రయాణికులకు సరైన సమయానికి ఫుడ్ అందించాలని కోరారు. అనంతరం రెస్టారెంట్ నిర్వాహకులు భీమ్ భరత్ ను శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మద్దెల శ్రీనివాస్, ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మరియు రెస్టారెంట్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ స్వేచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ చైర్మన్ గా దౌపాటి మల్లేష్ ఏకగ్రీవంగా

**కుత్బుల్లాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి )**

తెలంగాణ స్టేట్ స్వేచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ చైర్మన్ గా దౌపాటి మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నిక శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశంలో యూనియన్ చైర్మన్ ఎత్తిరి గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రైవేటు ఉద్యోగస్తుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు నాగేష్ ఆధ్వర్యంలో మల్లేష్ కు నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపా రు స్వేచ్ఛ ఆటో కార్మికులకు అండగా ఉంటామని ఎవరికి ఏ ఆపద వచ్చినా తన ముందుండి కొట్లాడి వాళ్ళ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ముందు ముందు మనమంతా ఐక్యతతో ఉండి మన సమస్యపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంకటేశ్వరరావు ప్రైవేట్ డ్రైవర్ యూనియన్ చెవిటి వెంకన్న ఉప్పల్ సర్కిల్ కన్వీనర్ ఎడవెల్లి సన్నీ సికింద్రాబాద్ కోకన్వీనర్ ప్రవీణ్



బాలానగర్ కన్వీనర్ బి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మద్దతుతో జోగిపేట పట్టణంలో అభివృద్ధి పనులు



- 6 కోట్లతో నిర్మించనున్న అందోల్ జోగిపేట మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ
- భవాని నిర్మాణం నాణ్యతతో ప్రత్యేక శ్రద్ధ చూపి సంవత్సరంలో పూర్తికి చొరవ

సంగారెడ్డి ,నవంబర్ 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని జోగిపేటలో 6 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న నూతన మున్సిపల్ భవన నిర్మాణానికి సోమవారం ఆర్ వి ఎస్/ సని క్ష సర్వీసెస్ సమస్త మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం మున్సిపల్ పాలకవర్గం సిబ్బందితో కలిసి చేశారు. గత పది సంవత్సరాలలో జరగని ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మద్దతుతో ఈ నియోజకవర్గం, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక రూపకల్పన చేసి మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య అన్నారు. తాసిల్దార్ గృహ నిర్మాణ స్థలం దాదాపు 30 గుంటల స్థలం ఉండగా మంత్రి మద్దతు తో భూమి మున్సిపల్ భవన నిర్మాణానికి మంజూరు చేయించారని ఈ ప్రాంత అభివృద్ధికి 500 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు కృషి చేస్తా మని అన్నారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల సత్య నారాయణ (చిట్టిబాబు) మాట్లాడుతూ గత ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాంత లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మద్దతుతో జోగిపేట వ్యాపార సంస్థ మరింత అభివృద్ధి చెందాలని 80 కోట్లతో అజ్జ మరి రోడ్డు 40 గ్రామాల ప్రజలకు సౌకర్యం కల్పించే విధంగా రూప కల్పన చేసి పనులు ప్రారంభించారని మున్సిపల్ భవాని నిర్మాణం నాణ్యతతో ప్రత్యేక శ్రద్ధ చూపి సంవత్సరంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కోరారు. 1వ వార్డు వార్డు కౌన్సిలర్ డాకురి శివశంకర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ భవనంలో మున్సిపల్ కార్యాలయాన్ని ప్రారంభించారని అప్పటి భవనం శిథిలావస్థకు చేరడంతో పక్కనే ఉన్న వెటర్నరీ భవనంలోకి మున్సిపల్ భవనాన్ని మార్చడం జరిగిందని దశాబ్ద కాలంలో భవనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి మద్దతు మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ విషయమని అన్నారు . ఈ కార్యక్రమంలో అందోల్ జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు కోరబోయిన నాగరాజు, రంగ సురేష్, దుర్గేష్, సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, సత్యం మున్సిపల్ కమిషనర్ తిరుపతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్లలో అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

- సెంట్రింగ్ బాక్సులు చోరీ చేస్తూ పట్టుబడ్డ అంతరాష్ట్ర ముఠా సభ్యులు
- 8 మంది అరెస్ట్ పరారీలో మరో 10 మంది
- కేసు వివరాలు వెల్లడించిన సీఐ భూపాల్ శ్రీధర్

చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):

సెంట్రింగ్ బాక్సులు, జాకీ రాడ్స్ దొంగతనం చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను చేవెళ్ల పోలీసులు పట్టుకున్నారు.సోమవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్లో సీఐ భూపాల్ శ్రీధర్, డిటెక్టివ్ సీఐ రమేశ్ నాయుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. –ముషీరాబాద్ పరిధి గోలక్వార్లోని గుల్షన్ నగర్ కు చెందిన మోసిన్ అహ్మద్ స్క్రాప్ (చెత్త )వ్యాపారం చేస్తుండేవాడు. ఆర్థికంగా “ఇబ్బంది ఉండడంతో ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఉత్తర్ ప్రదేశ్ చెందిన 17 మంది లేబర్లతో ముఠా –ఏర్పాటు చేసి.. వారికి వెహికల్(టాటా ఏస్) కూడా సమకూర్చాడు. వీళ్లు ఉదయం పూట నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద –రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో సెంట్రింగ్ బాక్సులు, జాకీలు,రాడ్స్ దొంగిలించి మోసిన్ అహ్మద్ కు అప్పజెప్పేవాళ్లు, ఇందుకు వారికి ఆయన డబ్బులు ఇచ్చేవారు. ఇలా సంగారెడ్డి, మేడ్చల్ రంగారెడ్డి జిల్లాలోనూ –దొంగతనాలు చేశారు. గత ఆరేడు నెలల్లోనే వీరిపై చేవెళ్ల పోలీస్ స్టేషన్ 6 కేసులు, మొయినాబాద్ లో 3, శంకర్పల్లిలో 1, మోకిల పీఎస్ లో 1 కేసు నమోదైంది. దీంతో వీరిపై నిఘా పెట్టిన పోలీసులు ఈ నెల 9 న చేవెళ్ల మండలం ముడిమ్యాల గేట్ –దగ్గర నిర్మాణంలో ఉన్న భవనం యజమానులు రిజ్వాన్, ఆహ్మద్ కలిసి నిందితులను పట్టుకునేందుకు ప్లాన్ వేశారు.ఇందులో భాగంగానే అదే రోజు రాత్రి అక్కడే రెక్కి నిర్వహించారు. అనుమానించినట్టుగానే ఏడుగురు నిందితులు –మహమ్మద్ రహిమాన్, ఆర్బాజ్, ఆయాజ్, షకీల్, గౌస్ అలీ, కలీముద్దీన్, ఆన్సార్ అలీ, అక్కడికి రాగా.. పోలీసులు రెడ్ –హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వీరిని పట్టుకునే క్రమంలో ఇద్దరు పై



దాడి చేశారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా.. ప్రధాన నిందితుడు మోసిన్ అహ్మద్ పేరు చెప్పడంతో ఆయనను కూడా అరెస్ట్ చేసి 8 మందిని కోర్టులో హాజరు పరిచారు. కోర్డు ఆదేశాల మేరకు మళ్లీ పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించగా.. బాక్సులు ఉంచిన స్థలంతో పాటు మిగితా నిందితుల సమాచారం ఇచ్చారు. దీంతో 11 కేసులకు సంబంధించి 4,566 సెంట్రింగ్ బాక్సులు దొంగతనం చేయగా.. ముషీరాబాద్ ఓపెన్ ప్లేస్లో ఉంచిన రూ.25 లక్షల విలువైన 3,732 బాక్సులు స్వాధీనం చేసున్నామని సీఐ వివరించారు. అనంతరం వీరిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ చేశామని, మరో 10 మంది నిందితులు అల్తాఫ్, ఇమ్రాన్, అఖిల్ బాజ్పేయి, బజాల అలీ, అజీజ్ అలీ, “అర్వాజ్, రిజ్వాన్, బాసిమ్ ఖాన్. నన్నే, ఖలీద్ పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకున్నామన్నారు. ఈ కేసుకు –సంబంధించిన సంగారెడ్డి, మేడ్చల్ పోలీసులకు ఇప్పటికే సమాచారం ఇచ్చామని, యూపీ పోలీసులకు కూడా సమాచారం ఇస్తామని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసులతో పాటు నిందితులను పట్టుకునేందుకు సహకరించిన భవనం యజమానులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీకాంత్ –రెడ్డి సంతోష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి)

మల్లాపూర్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించారు. రెడ్డి సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు కాసం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ముత్యం రెడ్డి సహా కోశాధికారి రాజిరెడ్డి తదితరులను ఎమ్మెల్యే అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

- భక్తి భావం అలవర్చుకోవడం వల్లే శాంతియుత సమాజం
- భజన కీర్తనలతో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ





యాచారం, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):

బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు గురు స్వామి కొప్పు భాష ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం ఆయన స్వగృహంలో భక్తజన సందోహం నడుమ భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. మహా పడిపూజకు బిజెపి జాతీయ అధ్యక్షుడు మురళీధరరావు, మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఇతర ముఖ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అయ్యప్ప భజన కీర్తనలతో అలరించగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ పూజాభిషేకాలతో అయ్యప్ప స్వామి నామ స్మరణ మార్మోగింది. భక్తిశ్రద్ధలతో భక్తులు వేలాదిగా పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. భక్తి భావం అలవర్చుకోవడం వల్లే శాంతియుత సమాజం నెలకొంటుందని అయ్యప్ప స్వాముల పూజలతో సమాజానికి మేలు జరగాలని పాల్గొన్న వారంతా ఆకాంక్షించారు. గురు స్వామి కొప్పు భాష వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. మహా పడిపూజలో ఆచారి బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీర బొమ్మల శ్రీనివాస్, నడికుడి కృష్ణ, అమృత సాగర్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసిల్దార్ అయ్యప్ప, భక్తజన సందోహం అశేషంగా పాల్గొన్నారు.

## గొడ్డలి బలమైనదే కానీ.దానితో వెంట్రుకలను కత్తిరించలేము

ప్రజా జ్యోతి నవంబర్ 25 మేడ్చల్ జిల్లా ప్రతినిధి



బ్లేడు పదునైనదే కాని దానితో చెట్లను నరకలేము అందరిలోనూ సామర్థ్యం ఉంటుంది కానీ ఒకేరకమైన సామర్థ్యం ఉండదు అందరం బాగుండాలి అందులో మీరు మీ కుటుంబసభ్యులు అందరు బాగుండాలి. మనిషి జీవితం చూడడానికి బాగనే కనిపిస్తుంది మనతో పాటు తోడుగా చాలా మంది ఉన్నట్లు అనిపిస్తుంది కానీ నిజానికి అక్కడ నీ రెక్కలు అడినంత కాలమే నీ తోడైనా మనతో ఉండేది. జర్నలిజం ద్వారా ఒక్కరిలో నువ్వు తెచ్చే మార్పు ప్రపంచం ప్రగతి వైపు దూత వెబ్ సిరీస్ లో ఒక సిన్సియర్ జర్నలిస్ట్ స్పీచ్,అవినీతి రాజకీయ నాయకులను, మరియు వాళ్ల బినామీలను అవినీతి ప్రభుత్వ అధికారులను వాళ్ల బినామీలను ఏరిపారేసే నిజమైన నిఖార్సయిన నిష్పక్షపాత నీతి నిజాయితీ గల చదువుకున్న మేధావులు యువయువతి యువకులు వాలంటరీగా దేశం కోసం సామాన్య ప్రజల కోసం, ఈ వేదిక నుండి సీసీ కెమెరా వలె సైనికుడు వలె దమ్ము ధైర్యం గల అవినీతిపరులను వేటాడే మూడో నేత్రం లా పనిచేసే జర్నలిజం వాలంటరీగా భావితరాల భవిష్యత్తు కోసం ముందుకు రావాలి.

## బంగారు మైసమ్మ ఆలయ సుందరీకరణ

- 15 లక్షలతో ఆలయ సుందరీకరణ చేపట్టిన విగ్నేష్ గౌడ్
- వైభవంగా సహస్ర చండీయాగం



చేవెళ్ల నవంబర్ 25 (ప్రజా జ్యోతి):



చేవెళ్ల మండల పరిధిలోని కుమ్మర గేటు సమీపంలో బంగారు మైసమ్మ దేవాలయంలో విగ్నేష్ గౌడ్ ఆధ్వర్యంలో 15 లక్షలు ఖర్చుచేసి సుందరీ కరణ చేశారు. కాళీ మందిర్ లో ఉండే నిర్మాణ శైలిలో బంగారు మైసమ్మ దేవాల యం అభివృద్ధి చేశారు. అనంతరం సోమ వారం సహస్ర చండీయాగం అర్చకులు శ్రీపాద్ ఆధ్వర్యంలో సహస్ర చండీయాగంతో పాటు బంగారు మైసమ్మ తల్లి దేవాలయ శిఖర స్థాపన గణపతి పూజ హవచన రుత్విక్ వర్ధన స్నాపనం జలాధివాసం ధన్యాదివాసం పూర్ణాహుతి కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఈ యొక్క చండీయాగాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించామని విగ్నేష్ గౌడ్ తెలిపారు. సకాలంలో వర్షాలు సరైన సమయంలో కురవాలని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. విశ్వక్ శాంతిని ఆకాంక్షిస్తూ సహస్ర చండీయాగం నిర్వహించినట్లు విగ్నేష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి



- డాక్టర్ ఎన్ సత్యనారాయణ ఐఏఎస్
- ఘనంగా సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో స్పోర్ట్స్ డే వేడుకలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐఏఎస్ సత్య నారాయణ




చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని డాక్టర్ సత్యనారాయణ ఐఏఎస్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి గ్రామర్ హైస్కూల్లో సోమవారం యాన్యువల్ స్పోర్ట్స్ డే (క్రీడా ఉత్సవ్ 2024) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎన్ సత్యనారాయణ ఐఏఎస్ పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాల జెండాను ఎగురవేసి క్రీడా జ్యోతిని వెలిగించారు. పాఠశాలలో విద్యార్థులు చేసిన మార్చ్ ఫాస్ట్ కవాతు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జండా ఊపి 4x100 రిలే ఫైనల్ గేమ్స్ కబడ్డీ గర్ల్స్ వాలీబాల్ టెన్నికాయిట్ పాటలను ప్రారంభించారు. పాఠశాలలో కొత్తగా నిర్మించిన క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోర్ట్ ఇండోర్ గేమ్స్ కిడ్స్ ప్లే గ్రౌండ్ లను ప్రారంభించారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు డ్రిల్స్ పిరమిడ్స్, కుంపు ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆటలు వినోదానికే కాకుండా మానసిక ఉల్లాసాన్ని దేహదారుఢ్యాని పెంపొందిస్తాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల మానసిక స్థితిని గమనిస్తూ వారి ఆనందానికి అవరోధాలు లేకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదని హితవు పలికారు. అనంతరం పాఠశాల డైరెక్టర్లు నాయుడు, స్వరూప్, నాగరాజ్ శ్రీనివాస్ వినోద్ శ్రీనివాస్ బంగారయ్య ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ్ స్నేహలత కలిసి ముఖ్య అతిథిని సన్మానించారు. ఆటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి అడ్డు పడుతున్న దుండిగల్ బి ఆర్ ఎస్ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ పై రెవిన్యూ అధికారులకు పిర్యాదు

కుత్బుల్లాపూర్ నవంబర్ 25(ప్రజా జ్యోతి )



రోడ్డు నిర్మాణానికి అడ్డు పడుతున్న దుండిగల్ బి ఆర్ ఎస్ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ పై వీరహనుమాన్ కాలనీ సభ్యులు రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దుండిగల్ గ్రామం సర్వే నెంబర్లు 24 26 94 లో 60 గజాల ప్లాట్లను సుమారు మూడు వందల మందిమి 2008.2009లో కొనుగోలు చేసాం అని . ప్లాట్లను పూనాదులు వేసుకుని అప్పుడు అప్పుడు చూస్తూ ప్లాట్లను కాపాడు కొన్నాం. అన్నారు. ఈ మద్య టీఆర్ఎస్ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ దారి ప్రక్కన ఉన్న పెంటా కుప్పలని చదును చేసి ప్లాట్లు చేసాడు. ఆ ప్లాట్ల దారి నుండి మా ప్లాట్లలోకి దారిలో పొనివ్వ కుండ అడ్డుపడుతున్నాడని వారు ఆరోపించారు. ఈ దారిలో రైతులే పోవాలి తప్ప ప్లాట్లదారులు పోవద్దు అని భయపెట్టుతున్నాడని ఆరోపించారు.. ప్లాటుకు కొంత డబ్బులు ఇస్తేనే దారి నుండి వేల్లాలని ఇబ్బంది పడుతున్నారని, గ్రామ ప్రజలు ఆ పెంటల భూమి ప్రభుత్వ భూమి అంటున్నారు. గత యభై సంవత్సరాలుగా ఈ దారి వెంటనే నడచి వెల్లేవారమని గ్రామస్తులు చెబుతున్నారు. 2008నుండి ఇన్ని సంవత్సరాలుగా మిమ్మల్ని ఎవరు ఇబ్బంది పెట్టలేదన్నారు ఇప్పుడు టిఆర్ఎస్ కౌన్సిలర్ దౌర్జన్యంగా మా నుండి డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారని అన్నారు . కావున మాకు దారి సమస్య తీర్చి యదావిదిగా దారిని చూపాలని రెవిన్యూ అధికారు లకు వినతిపత్రం అందజేశామన్నారు. త్వరలో కలెక్టర్ ను కలసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న శ్రీనివాస్ యాదవ్ పై పిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ టి పి సి సి జాయింట్ సెక్రటరీ పోలీసు జీవేందర్ రెడ్డి, కాలనీ సభ్యులు కట్టా మహాలక్ష్మి, సాయిరాం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జురిస్ట్, సేవారత్న అవార్డ్స్-24

ముషీరాబాద్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :



తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర ఆధ్వర్యంలో ఈనెల 26న జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలంగాణ మేధావులు ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉ.10 నుంచి 1 వరకు జరిగే కార్యక్రమంలో ప్రముఖ లా ప్రొఫెసర్, చైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ వారితోపాటు రిటైర్డ్ జస్టిస్ పిఎస్ నారాయణ, జుడీషియల్ ఆఫీసర్ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ ఆర్టీఐ జడ్జ్ టీ.గోపాల్ సింగ్, మాజీ హైకోర్టు ప్రభుత్వ ప్లీడరు డిఎల్ పాండు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. హైకోర్టు న్యాయవాదులు స్వదేశ్, అయోధ్య సాయి చక్రవర్తి, వి.శత్రు నాయక్, గద్దగుట్టి ఎట్టయ్య, డి.రాజిరెడ్డి, కానాపురం అమూల్య, ముస్తఫా అహ్మద్ అమీర్ లను జూరిస్ట్ అవార్డుతో సన్మానిస్తారని. సేవరత్న గ్రహీతలు ఎల్.సి.గోపయ్య, ఎస్.దీపక్ రాజ్, జి.వీరమ్మ, కెప్టెన్ డాక్టర్ మదుగు విజయం కుమార్, గుడిమల్లి శ్రీనివాస్, దీపంకర్ పాల్, రుద్రారం అంజయ్య ముదిరాజ్, డా. పి.శ్యామ, చంద్రయ్యలకు సేవ రత్నా పురస్కార్ ప్రధానం చేసి శాలువా మెమెంటోలతో సత్కరిస్తారని తెలిపారు.

# బిబిజె నెట్వర్క్ ఆధ్వర్యంలో డీ.ఎస్.పీ గంగాధర్ కు సన్మానం

**ముషీరాబాద్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :**

పే బ్యాక్ టు ద సొసైటీ రూపంలో ఎన్నో కార్యక్రమాలకు, ఎంతోమంది విద్యార్థులకు వారి భవిష్యత్తు కొరకు తన వంతు సహకారాలు అందించిన డీ.ఎస్.పీ మధనం గంగాధర్ కు ఆత్మీయ సన్మాన సభ సోమవారం లక్డికాపూల్ లో కెవిఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో బీబీజే నెట్వర్క్ వ్యవస్థాపకుడు డాక్టర్ కళ్లెం అంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తన డిఎస్పి పదవికి గంగాధర్ విఆర్ఎస్ తీసుకొని ప్రజా క్షేత్రంలోకి రావడం, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలబడడం గొప్ప పరిణామం అని కొనియాడారు. బిబిజే నాయకులు మాట్లాడుతూ మధనం గంగాధర్ కు తమ వంతు మద్దతు ఉంటుందని, ఆయన సేవలను కొనియాడారు. తన గెలుపు కోసం కృషి చేయాల్సిన బాధ్యత యావత్తు పట్ట భద్రులపై ఉందన్నారు. గంగాధర్ మాట్లాడుతూ సమాజంలో ఒక మంచి ఐడియాలజీతో గొప్ప మార్పు కోసమే రాజకీయాల్లోకి వస్తున్నానని తెలిపారు. పరిమితమైన సేవల నుండి అపరిమిత సేవలు చేయడానికి విఆర్ఎస్ తీసుకున్నానని చెప్పారు. ఈ సన్మాన సభలో ప్రోగ్రాం చీఫ్ కో-ఆర్డినేటర్ కళ్యాణం శరత్ చంద్ర,




బీబీజే నాయకులు డా.ఎన్ఆర్ వెంకటేశం, సిరిగిరి మన్నెం, కోడిగంటి నరసింహ, సిరిపాటి వేణు, కడమంచి సహదేవుడు, గగనం మన్నెం, పోవనపు బాల నరసింహ, మేధావులు మోతే శివశంకర్, కళ్యాణం నరసింహ, చిత్తారి అనంతయ్య, నిదానకవి జయమ్మ, కళ్యాణం ధనుంజయుడు, చింతల యాదగిరి, రాసూరి శివరాజ్, యూత్ నాయకులు కడమంచి చెన్నయ్య, పసుపుల రాజేష్, కడమంచి శివ, డా.సిరిసిరి గురుస్వామి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూమి పూజ

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 25 ( ప్రజా జ్యోతి )**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు గ్రామం కొండపై నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూమి పూజ మహోత్సవానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణాల నడుమ వారు ప్రత్యేక భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మునగనూరు కొండపై శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించాలని గత దశాబ్ద కాలంగా దృఢ సంకల్పంతో ఉన్నానని, ఆ భగవంతుని ఆశీస్సులతో హైదరాబాద్ నగరానికి తలమానికంగా తూర్పు వైపున ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం వారు జూబ్లీహిల్స్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ భగవంతుని కృపకు పాత్రులు కావాలనిఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో నిర్మించ తలపెట్టిన దేవాలయం ఆనంద నిలయంగా రూపుదిద్దుకోవాలనిఆయన ఆకాంక్షించారు.మునగనూరు గ్రామ కొండ ఎత్తైన ప్రదేశంలో ఉండడంతో భవిష్యత్తులో పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని అన్నారు.నేటి నుండి ఈ కొండ పవిత్ర



స్థలంగా ఉంటుందని, ఇక్కడ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తప్ప ఇతరులకు చోటు లేదన్నారు. ఆలయ నిర్మాణం నిర్విఘ్నంగా కొనసాగేందుకు ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలన్నారు. ఆపదమొక్కులవాడేఅందరికీ అండగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,మల్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, 15వ వార్డు కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి,ధనరాజ్,కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సి.హెచ్ భాస్కర్ చారి,మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులుభారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జహీరాబాద్, నవంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన 1998, 1999, సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరూ కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామచంద్రపురంలో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత 25 సంవత్సరాల క్రితం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ కలిసి పాత గుర్తింపులు చేసుకున్నారు. తనకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... 25 సంవత్సరాలు పూర్తి అయిన మేము మిమ్మల్ని పూర్తిస్థాయిలో మర్చిపోయిన సరే మీరు 25 సంవత్సరాల తర్వాత మమ్మల్ని గుర్తించి ఇలాంటి కార్యక్రమం నిర్వహించి మమ్మల్ని ఆహ్వానించడం ఎంతో సంతోష కరం ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సాంప్రదాయాలు గతంలో చదవు కున్న విద్యార్థుల దగ్గర మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు చదువుకున్న పిల్లలకు ఇవన్నీ ఎలాంటి సంప్రదాయాలు లేవు అని పేర్కొన్నారు. అదేవిధంగా 25 సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న న్యాయ వాది ఓం ప్రకాష్ మాట్లాడుతూ... 25 సంవత్సరాల తర్వాత పదో తరగతిలో చదువుకున్న విద్యార్థులందరూ కలుసు కోవడం చాలా ఆనందంగా కనిపిస్తుంది అదే పేర్కొన్నారు. నిరంతరం కార్యక్రమం అన్న దానం మరియు ఆట పాటలు, డాన్సింగ్లతో విద్యార్థులందరూ సంబరాలు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు అధికారులతో కలిసి డివిజన్లోని సూర్య నగర్ కాలనీలో జరుగుతున్న నూతన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసిరోడ్ నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీవాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ సీసీ రోడ్ నిర్మాణం చేపట్టాలని వారు సూచించడం జరిగింది. ఈ యొక్క పరిశీలనలో డి ఈ దామోదర్ ఏ ఈ హేము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీలో తప్పులు దొరలకుండా జాగ్రత్త వహించాలి

**-జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**జడ్చర్ల నవంబర్ 25 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు .సోమవారం జడ్చర్ల లో డా.బి.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల,శ్లోక పాఠశాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో సేకరించిన వివరాలు డేటా ఎంట్రీ కలెక్టర్ పరిశీలించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. త్వరితగతిన ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆన్లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతికపరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ బ్రాహ్మణగౌడ్ ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అడుగు కదలని ఏరియా ఆసుపత్రి నిర్మాణం





**పడకేసిన 100పడకల ఆసుపత్రి**

**ఏరియా ఆసుపత్రికి రూ.17.50 కోట్లు మంజూరైనా నిర్మాణానిక నోచుకోని వైనం**

**పట్టించుకోని ఎమ్మెల్యే, సరైన వైద్య సిబ్బంది లేక ప్రజలకు అందని వైద్యసేవలు**

**కోటి వ్యాయంతో నిర్మించిన ఆక్సీజన్ ప్లాంట్, పవర్ జనరేటర్ నిరుపయోగం**

**బొక్కల, కండ్ల పండ్ల డాక్టర్ పోస్టులు కాళీ**

**అల్ట్రాసౌండ్ మిషన్ ఆపరేటర్ రేడియాలజిస్టు లేక ప్రయివేట్ పయనమైన గర్భిణులు**



**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):** నియోజకవర్గంలో పెరుగుతున్న పాపులేషన్కు దృష్టిలో ఉంచుకొని చేవెళ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్ సి)ను గత ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిగా మార్చేందుకు రూ. 17కోట్ల 50లక్షలు మంజూరు చేసింది. ఈ 30 యేండ్ల చేవెళ్ళ ప్రజల కల కాగితాలకే పరిమితమైంది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి ఏరియా ఆసుపత్రిగా మారేందుకు అడుగు ముందుకు పడడంలేదు. పాపులేషన్కు తగిన వైద్య సిబ్బంది లేక తీవ్ర ఇబ్బంది నెలకొంది. యేండ్లు గడిచిన 100 పడకల ఆసుపత్రి ఊసే లేదు. ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి రూ.17.50 కోట్లు మంజూరై ఏడాదిన్నర గడిచిన ఇక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఆసుపత్రి నిర్మాణానికి స్థల సేకరణ జాప్యంతో నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఏర్పడింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను అప్గ్రేడ్ చేసి ఏళ్లు గడుస్తున్నా దీని స్థాయి పెరగలేదు. 100 పడకల ఆసుపత్రిగా 2022 సంవత్సరంలో గత ప్రభుత్వం అప్గ్రేడ్ చేసింది. ఆసుపత్రి నిర్మాణం కోసం రూ.17.50 కోట్లు మంజూరు చేసింది. ఏడాదిన్నర క్రితం నిధులు మంజూరైనప్పటికీ, అసుపత్రి నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అసుపత్రి నిర్మాణం కోసం స్థల సేకరణ చేపట్టాల్సి ఉంది. ఇటు నాయకులు అటు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారుల రాతపూర్వక ఆదేశాలు వస్తేనే స్థలాన్ని కేటాయిస్తామని రెవన్యూ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో 58 మంది వైద్య సిబ్బందికి 31 మంది ఉన్నారు. 28 పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. 20 మంది డాక్టర్లు ఉండాల్సింది 11 మంది మాత్రమే ఉన్నారు. 9డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 11 మంది డాక్టర్లు కూడా అందుబాటులో ఉంటలేరు. డాక్టర్స్ అందరు నగరం నుంచి రాకపోకలు కొనసాగిస్తున్నారు. వంతుల వారీగా వైద్యం అందిస్తున్నారు. ఆర్థో పెడిక్, కండ్ల డాక్టర్, డెంటల్ డాక్టర్ లేకపోవడంతో పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు. ఓపీ సంఖ్య విపరీతంగా పెరిగింది. రోజుకు 400-500 వరకు ఉంటుంది. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో సంత ఉంటంతో రోగుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. మెరుగైన వైద్య సౌకర్యం అందకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. ఆసుపత్రిలో బ్లెడ్ బ్యాంక్ లేకపోవడంతో ఆపరేషన్ సమయంలో రక్తం కోసం నగరానికి వెళుతున్నారు. గర్భిణులకు స్కానింగ్ కష్టాలు.. కడుపులో బిడ్డతో 42 కిలో మీటర్ల మేర ప్రయాణం చేస్తున్నారు. నగరానికి వెళ్లి స్కానింగ్ చేయిస్తున్నారు. పేరుకే పెద్దాసుపత్రి కానీ.. ఇక్కడ గర్భిణులకు అవసమయ్యే అల్ట్రాసౌండ్ మిషన్ లేదు. గత 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం సరఫరా చేసిన యంత్రం పనిచేయడం లేదు. అల్ట్రాసౌండ్ తో పాటు రేడియాలజిస్టు లేదు. ముగ్గురు గైనకాలజిస్టులు ఉన్నప్పటికీ వారానికి రెండు సార్లు చుట్టపు చూపులా ఇలా వచ్చి అలా వెళుతున్నారు. ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రి దగ్గరలో ఉంటంతో అక్కడికి రెఫర్ చేస్తున్నారు. అక్కడ డెలీవరికీ కోసం అందని మొత్తంలో గుంజుకుంటున్నారు. ల్యాబ్ టెక్నిషియన్ ఒక్కరే ఉండటంతో ఇబ్బందులు నెలకొంటున్నాయి. రూ. 80 లక్షల ఆక్సీజన్ ప్లాంట్ నిరుపయోగం కరోనా సమయంలో ఆక్సీజన్ కోసం అల్లాడుతున్న సమయంలో భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) ప్రతినిధులు రూ.80 లక్షలు ఖర్చు పెట్టి ఆక్సీజన్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. రోజుకు 250 ఆక్సిజన్ సిలిండర్లను ఉత్పత్తి చేసే సామార్థ్యం ఉంది. ఆక్సిజన్ సిలిండర్ కొనసాగించేందుకు అవరమైన రూ. 10 లక్షలకు పైగా విలువ చేసే పెద్ద జనరేట్ను స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇచ్చారు. ఏ ఒక్క రోజు కూడ ఈ ప్లాంట్ ను వినియోగించిన దాఖలాలు లేవు. 10 లక్షలు ఖరీదు చేసే జనరేటర్ కూడ ఎండకు ఎండుతూ... వానకు నానుతూ.... దర్శనమిస్తుంది. దాతలు ఇచ్చిన మరో జనరేట్ కూడ వినియోగంలో లేదు. ప్రత్యేకంగా విద్యుత్ క్రూన్స్ఫర్మర్ లేకపోవడంతో ఓల్టేజీలో హెచ్చుతగ్గులతో డయాలసిస్ కేంద్రంలో ఇటీవల షాట్ సర్క్యూట్ వచ్చి వైరింగ్ మొత్తం పాడైంది. విద్యుత్ అధికారులు ప్రత్యేకంగా ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో తరచూ ఓల్టేజీలో హెచ్చుతగ్గులు వస్తూన్నాయంటున్నారు. ఆక్సిజన్ ప్లాంట్ కొనసాగాలంటే. ప్రత్యేకంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ అవసరమని వైద్యులు, సూపర్డెంట్ చెబుతున్నారు. ఆసుపత్రి సూపర్డెంట్ రాజేంద్రప్రసాద్ వంద పడకల ఆసుపత్రి ఆస్పత్రి నిర్వహణ తదితర అంశాల గూర్చి చేవెళ్ల పి హెచ్ సి సెంటర్ సూపరింటెండెంట్ వివరణ. తెలంగాణ వైద్య సేవలు మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఎంఎస్ఐడీసీ )వారు స్థల పరిశీలన చేయాల్సి ఉంది. దామరగిద్ద గ్రామ రెవిన్యూలో 10ఎకరాలు, కందవాడ గ్రామ రెవిన్యూలో 7 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. ఏరియా ఆసుపత్రి స్థల పరిశీలనకు సంబంధించిన ఫైల్ టీఎస్ఎంఎస్ఐడీసీ వద్ద ఉంది. ఆక్సిజన్ ప్లాంట్ డయాలసిస్ తదితర ఆసుపత్రి అవసరాలకు రన్ చేయడానికి విద్యుత్ అవసరం. ఆస్పత్రికి సపరేట్ ట్రాన్స్ఫర్మర్ మీటర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు లెటర్ పెట్టాం. సిఎస్ ఆర్ ఫౌండేషన్ తరపున డొనేట్ చేసిన 250 కేవి,జనరేటర్ ఉంది. స్థానిక ఎంపిపి డొనేట్ చేసిన15 కేవి జనరేటర్ ఉంది.మరో 30 కేవి జనరేటర్ కూడా ఉంది. గతంలో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల డయాలసిస్ సెంటర్లో అగ్నిప్రమాదం జరిగింది. ఏవివిపి ఏఈ వాళ్లకు లెటర్ పెట్టాం. రేడియాలజిస్ట్ పోస్ట్ మార్టమిస్ట్ లేరు. అందువల్ల గర్భిణీ స్త్రీలకు అల్ట్రా సౌండ్ పరీక్షలు లేకపోతున్నాం. బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేసి వికారాబాద్ పంపిస్తున్నాం. డాక్టర్స్ స్టాఫ్ మొత్తం 20 మంది. ఇందులో 10 పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు.